జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 175 విశాఖపట్నం శుక్రవారం 24 ఫిబ్రవరి 2023 8 పేజీలు వెల : 5.00

## వివేకా హత్య .. ఫ్యామిలీ గొడవలే...

### ఓ కొలిక్కి వచ్చిన వివేకా హత్య కేసు

### సిబిఐ దర్యాప్తు పూర్తి





హైదరాబాద్, ఫిబ్రవరి 23, :మాజీ మంత్రి వివేకా హత్య కేసు విచారణ ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. నిందితుడు సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్‌పై సీబీఐ.. తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. వివేకాను సునీల్ యాదవ్ ఇతర నిందితులతో కలిసి హత్య చేశాడన్న సీబీఐ హత్య జరిగిన రాత్రి సునీల్, వైఎస్ అవినాష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లాడని పేర్కొంది. అవినాష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో వివేకాకు రాజకీయ వైరుధ్యం పెరిగిందని.. ఎంపీ టికెట్ అవినాష్‌కు బదులుగా తనకు ఇవ్వాలని వివేకా కోరుకున్నారని వివరించింది.ఎంపీ టికెట్ షర్మిల లేదా విజయమ్మ లేదా తనకివ్వాలని వివేకా కోరినట్లు సీబీఐ వెల్లడించింది. వివేకా రాజకీయ వ్యూహాలు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని శివశంకర్‌రెడ్డితో కలిసి అవినాష్, భాస్కర్‌రెడ్డి కుట్ర పన్నినట్లు కనిపిస్తోందని దర్యాప్తులో సీబీఐ తేల్చింది. సాక్ష్యాల ప్రకారం శివశంకర్‌రెడ్డితో కలిసి అవినాష్, భాస్కర్ కుట్రపన్నినట్లు కనిపిస్తోందని పేర్కొంది. ఐదుగురితో కలిసి అవినాష్‌రెడ్డి హత్యాస్థలానికి వెళ్లారన్న సీబీఐ.. వివేకా గుండెపోటుతో మరణించినట్లు అవినాష్‌రెడ్డి స్థానిక సీఐకి సమాచారం ఇచ్చారని తెలిపింది.అవినాష్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా వివేకా హత్యను దాచిపెట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోందన్న సీబీఐ. కుట్రలో భాగంగానే గుండె, రక్తవిరేచనాల కథ అల్లినట్లు కనిపిస్తోందని పేర్కొంది. నిందితులు వివేకా హత్య జరిగిన స్థలాన్ని శుభ్రం చేశారని సీబీఐ అధికారులు తెలిపారు. వివేకా శరీరంపై గాయాలు కనిపించకుండా బ్యాండేజ్ కట్టారని వెల్లడించారు.

**బాబాయ్ హత్య కేసులో అబ్బాయ్ విచారణ**

మాజీ ఎంపీగానే కాకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి తమ్ముడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బాబాయ్ కావడంతో వివేకా హత్య కేసు అధికార, విపక్షాల మధ్య ఆరోపణలకు, ప్రత్యారోపణలకు కేంద్ర స్థానంగా ఉంటోంది. అందులోనూ ప్రస్తుత ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని మరోసారి సీబీఐ విచారణకు పిలుస్తుండడంతో దీని ప్రాధాన్యం ఇంకా పెరిగింది.అవినాష్ రెడ్డిని తొలుత 2023 జనవరి 28న హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయంలో సుదీర్ఘంగా విచారించారు. విచారణకు తాను సహకరించినట్టు ఆయన మీడియాకు తెలిపారు. అయినా నెల తిరగకుండానే మరోసారి ఫిబ్రవరి 24న విచారణకు హాజరుకావాలంటూ అవినాష్ రెడ్డికి మరోసారి నోటీసులు అందాయి. ఈసారి అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిని కూడా విచారించేందుకు సీబీఐ సిద్ధమయ్యింది. తండ్రీ, కొడుకులిద్దరినీ ఒక్కరోజు వ్యవధిలో సీబీఐ విచారిస్తోంది. హైకోర్టు ఆదేశాల మేరకు 2020 మార్చి 11న ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. 2023 ఫిబ్రవరి 20 వరకూ 248 మందిని విచారించింది. సాక్షులు, అనుమానితుల నుంచి వివరాలు సేకరించింది. వారి వాంగ్మూలాలను రికార్డు చేసింది. వాటి ఆధారంగానే అవినాష్ రెడ్డిని రెండోసారి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని మొదటిసారి విచారిస్తోంది.

**జగన్, భారతి అనుచరులను కూడా...**

హత్య జరిగిన రోజు తాను వైఎస్ జగన్మోహన్ రెడ్డితోపాటు ఆయన భార్య భారతితో మాట్లాడినట్టు వైఎస్ అవినాష్ రెడ్డి విచారణలో వెల్లడయ్యిందని మీడియాలో కథనాలు వచ్చాయి. భారతి దగ్గర పనిచేసే నవీన్ అనే వ్యక్తి ఫోన్ ద్వారా భారతితోనూ, ప్రస్తుతం సీఎంవోలో ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి ఫోన్‌లో జగన్‌తోనూ మాట్లాడినట్టు అవినాష్ రెడ్డి తెలపడంతో నవీన్, కృష్ణమోహన్ రెడ్డి నుంచి కూడా సీబీఐ వివరాలు సేకరించింది. 2023 ఫిబ్రవరి 3న కడపలో వారిద్దరినీ సీబీఐ విచారించింది. ఐదు గంటల పాటు వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు.హత్య జరిగిన రోజు తెల్లవారు జామున 3గం.ల సమయంలో నవీన్, కృష్ణమోహన్ రెడ్డి నెంబర్లకు అవినాష్ రెడ్డి ఫోన్ చేసినట్టు కాల్ డేటా చెబుతుండటంతో సీబీఐ వారివురిని ప్రశ్నించింది. పలుమార్లు వారి ఫోన్‌కి కాల్ చేసినట్టు తేలడంతో వారి నుంచి సమాచారం తీసుకున్నారు.జగన్ సీఎం కాక ముందు నుంచీ ఆయనకు సన్నిహితుడిగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, భారతి ఇంట్లో పనిచేస్తున్న నవీన్ కూడా సీబీఐ విచారించడంతో ఈ కేసు విచారణ వేగవంతమయినట్టు కనిపిస్తోంది.

## గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ నజీర్



అమరావతిశ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గా భాధ్యతలు స్వీకరించడానికి విచ్చేసిన జస్టిస్ (రిటైర్డ్) ఎస్. అబ్దుల్ నజీర్ కి గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన. ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి, మంత్రి వర్యులు, ఉన్నతాధికారులు. విమానాశ్రయం నుండి రాజ్ భవన్ బయలుదేరిన అబ్దుల్ నజీర్. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు ఐఎఎస్ ఐపీఎస్ అధికారులు ప్రభుత్వాధికారులు. సాదరంగా స్వాగతం పలికారు

## అన్నాడిఎంకె పళనిస్వామిదే.. సుప్రీంకోర్టు స్పష్టం



చెన్నై :అన్నాడిఎంకె తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి (ఇపిఎస్) దేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అన్నాడిఎంకె తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారని మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. దీంతో అన్నాడిఎంకెపై తన అధిపత్యాన్ని నిలుపుకోవడానికి పన్నీర్ సెల్వం చేసిన ప్రయత్నాలకు బ్రేక్ పడింది. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం (ఒపిఎస్) వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. **(మిగతా 2లో..)**

## టీడీపీలోకి కన్నా లక్ష్మీనారాయణ

### కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు



గుంటూరు జిల్లా. తెలుగుదేశం పార్టీలోకి చేరిన కన్నా లక్ష్మీనారాయణ.ఆయనతో పాటు మరో 3 వేల మంది కూడా టీడీపీలో చేరిక సందడిగా మారిన టీడీపీ కార్యాలయంగుంటూరు:– ఏపీ రాజకీయాల్లో ఈరోజు ఒక కీలక ఘట్టం ఆవిష్కృతమయింది. సీనియర్ రాజకీయవేత్త, కాపు సామాజికవర్గంలో బలమైన నేత కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరారు.తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కన్నాతో పాటు ఆయన కుమారుడు, గుంటూరు మాజీ మేయర్ నాగరాజు కూడా టీడీపీలో చేరారు. వీరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులు 3 వేల మంది టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయం వద్ద కోలాహలం నెలకొంది. **(మిగతా 2లో..)**

## రసాభాసగా మారిన ఢిల్లీ డిప్యూటీ మేయర్ ఎన్నిక

### సభ శుక్రవారానికి వాయిదా



న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నిక ముగిసినప్పటికీ.. ఆప్, బిజెపిల మధ్య బుధవారం సాయంత్రం మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీని ఎన్నుకునేందుకు బుధవారం అసెంబ్లీలో కౌన్సిలర్లు సమావేశమైన కొద్దిసేపటికే సభ రసాభాసగా మారింది. అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.ఎంసిడి మేయర్‌గా ఎన్నికైన ఆప్ సభ్యురాలు షెల్లీ ఒబెరాయ్ సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తుండగా.. బిజెపి కౌన్సిలర్లు దాడికి దిగారు. కౌన్సిలర్లు కేకలు వేస్తూ, ఒకరిపై మరొకరు పిడిగుద్దుల వర్షం కురిపించారు. రేఖా గుప్తా మైక్ లను ధ్వంసం చేశారు. మరికొందరు నీళ్ల బాటిళ్లు, యాపిల్ పళ్లతో పాటు చివరికి బ్యాలెట్ బాక్సులను కూడా విసిరికొట్టారు. కొందరు ఘర్షణ పడుతుంటే.. ఇంకొందరు వీడియోలు తీశారు. దీంతో కౌన్సిల్ కార్యకలాపాలు నిన్న సాయంత్రం నుంచి ఎనిమిదిసార్లు వాయిదా పడుతూ.. గురువారం కౌన్సిల్ రద్దయింది. దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తాను స్టాండింగ్ కమిటీ ఎన్నిక నిర్వహిస్తుంటే.. బిజెపి కౌన్సిలర్లు తనపై దాడి చేసేందుకు యత్నించారని ఢిల్లీ మేయర్ ట్వీట్ చేశారు. బిజెపి సభ్యుల తీరు సిగ్గుచేటని, అది వారి గుండాగిరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజలు తమను విశ్వసించారని, క్రాస్ ఓటింగ్ కు తాము భయపడటం లేదని అన్నారు. బిజెపి ఓటమి పాలైందని.. అందుకే వారు భయపడుతుండవచ్చని ఎద్దేవా చేశారు. బిజెపి కౌన్సిలర్ల ప్రవర్తన దిగ్భ్రాంతిని కలిగించిందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మండిపడ్డారు.



# మీడియా స్వేచ్ఛను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయి: వి సి కె పార్టీ జాతీయ అధ్యక్షులు







విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: మీడియా స్వేచ్ఛను ,ప్రజాస్వామ్యం లో నాలుగో స్తంభంగా ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా స్వేచ్ఛను, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేస్తున్నాయని వి సి కె జాతీయ పార్టీ అధ్యక్షులు చిదంబరం పార్లమెంట్ సభ్యులు అయిన తిరుమవలం పేర్కొన్నారు. విజయవాడ సిద్ధార్థ కళావేదిక ఆడిటోరియంలో జరిగిన జర్నలిస్ట్ డెమోక్రటిక్ రైట్స్ పోరం (జే డి ఆర్ ఎఫ్) లోగో ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అంతర్జాతీయ మీడియా సంస్థ బీబీసీ పై దాడి చేయడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలపై మారణకాండ, గోద్రా అల్లర్ల ఆధారాలతో ప్రజలకు తెలియజేస్తున్న బీబీసీ పై దాడులకు పాల్పడడాన్ని ఖండించారు. వాస్తవాలు వెల్లడిస్తున్న మీడియా సంస్థలపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరి రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. ఇదేవిధంగా రాష్ట్రంలో సైతం మీడియాపై కక్షపూరిత ధోరణలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. అణగారిన ప్రజలకు, జర్నలిస్టులకు జె డి ఆర్ ఎఫ్ అండగా ఉంటూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మరో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల కోసం జర్నలిజం నినాదంతో ఆవిర్భవించిన జెడిఆర్ఎఫ్ జర్నలిస్టులందరికీ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఉ ద్యమించాలన్నారు. ఇప్పటికే చిన్న పత్రికలపై అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. పత్రికలు నడపడం, జర్నలిజం కత్తి మీద సాము వంటిదన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో జర్నలిస్టులకు రక్షణ కరువైందన్నారు. వారికి జీవన భద్రత కల్పించాలి. జె డి ఆర్ ఎఫ్ సభ్యులు వాస్తవాన్ని వెలికితీస్తూ ప్రజల్ని చైతన్యం చేయాలన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ అభద్రతా భావంలో ఉన్న జర్నలిస్టులందరినీ ఒక వేదికపై చేర్చుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు జెడిఆర్ఎఫ్ ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించిన నాయకుల్ని అలాగే జెడిఆర్ఎఫ్ అధ్యక్షులు పూల తోట కృష్ణ దంపతుల్ని అతిథులు ఘనంగా సత్కరించారు. అనంతరం అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2023 డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. జర్నలిస్ట్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం కార్యక్రమం జె డి ఆర్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వేడా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. దేవరకొండ వెంకటేశ్వర్లు, వి గణపతి, వికేసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, బాలసింగ్, శివప్రసాద్, ప్రముఖ మీడియాలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ నగేష్, ప్రముఖ బహుజన నాయకులు బేతాళ సుదర్శన్, ఏపీ పార్స్ స్టేట్ కో-ఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ మరియు ఆదివాసీ నాయకులు కుంభ ఆదిలక్ష్మి అవుల నీరజ కందుల శివయ్య ఆవుల సుధీర్ దేవరకొండ సాంబయ్య ఆవుల ప్రవీణ్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు జర్నలిస్ట్ తాతయ్య మోడీ, బుల్లెద్దు రమేష్, సద్గుణ రావు, రాజేంద్ర ,సాల్మన్ రాజు, సుధీర్, గంగాధర్, వెంకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# వివేకా హత్య .. ఫ్యామిలీ గొడవలే...

(మొదటిపేజీ తరువాయి)

అవినాష్ రెడ్డిని తొలిసారి విచారించిన తర్వాత సీఎంవోలో ఉన్న వారికి సైతం నోటీసులు వెళ్లడం, విచారణ జరపడంతో వారి నుంచి సేకరించిన సమాచారంతో అవినాష్ రెడ్డి నుంచి మరింత సమాచారం సేకరించే అవకాశం కనిపిస్తోంది. తదుపరి ఎలాంటి చర్యలుంటాయన్నది చూడాల్సి ఉంది.

**అవినాష్ రెడ్డిపై సునీత ఆరోపణలతోనే మొదలు**

వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె డాక్టర్ నర్రా సునీత మొదటి నుంచి నిష్పక్షపాత విచారణ చేయాలని కోరుతున్నారు. గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వ తీరు మీద వారు అనుమానాలు వ్యక్తం చేశారు.ఆ తర్వాత ఏపీ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తులో జాప్యం జరుగుతుండడం పట్ల కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ సీబీఐ దర్యాప్తు కోసం కోర్టుకి వెళ్లారు. విచారణ సజావుగా సాగడం లేదంటూ కేసుని ఏపీ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కూడా కోరారు. చివరకు 2022 నవంబర్ 22న కేసును కడప కోర్టు నుంచి హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకి బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. కేసు విచారణపై మృతుడి కుమార్తె, భార్య అనుమానాల నేపథ్యంలో బదిలీకి అనుమతిస్తున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది.కడప ఎంపీగా అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి పాత్రపై విచారణ చేయించాలని కోరుతూ డాక్టర్ సునీత నేరుగా రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖలకు ఫిర్యాదు కూడా చేశారు. దాంతో కేసు విచారణ హైదరాబాద్ కోర్టులో సాగుతుండగా, అవినాష్ రెడ్డి, ఆయన తండ్రికి నోటీసులు జారీ కావడం, విచారణ జరగడం కీలక పరిణామంగా మారింది.

**సీబీఐ ఎందుకొచ్చింది?**

2019 మార్చి 14వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. 15న పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ రోజు ఉదయం 8 గంటల సమయంలో మృతుడి పీఏ ఎంవీ కృష్ణారెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఎఫ్ఐఆర్ నెం. 84/2019 గా పులివెందుల పీఎస్ లో కేసు నమోదయ్యింది. ఐపీసీ సెక్షన్ 174 కింద అనుమానాస్పద మృతిగా నమోదు చేశారు.అదే నెల 28న ఈ కేసులో ఎం.వి. క్రిష్ణా రెడ్డితోపాటు యెర్ర గంగిరెడ్డి, ప్రకాష్ అనే వారిని సాక్ష్యాలు తారుమారు చేశారనే అభియోగాలతో పోలీసులు అరెస్టు చేసి, పులివెందుల కోర్టులో హాజరుపరిచారు. "నిందితులు వివేకా మృతదేహాన్ని బాత్‌రూం నుంచి బెడ్‌రూమ్‌కు తరలించారు. బెడ్ రూంలోని రక్తపు ఆనవాళ్లను తుడిచేసి, సాక్ష్యాలను తారుమారు చేశారు. పోలీసు అధికారులు దర్యాప్తు చేపట్టకముందే, వివేకా శవాన్ని అంబులెన్స్‌లో పులివెందుల ప్రభుత్వాసుపత్రి మార్చురీకి మార్చారు. వివేకా, తన మరణ కారణాన్ని తెలుపుతూ రాసిన ఉత్తరాన్ని ఆయన పీఏ క్రిష్ణా రెడ్డి దాచిపెట్టి, మరణ కారణం తెలిసి కూడా, తెలియదు అంటూ ఫిర్యాదు చేశాడు" అని పోలీసులు చెప్పారు. హత్య జరిగిన రోజు తొలుత గుండెపోటు అంటూ వైఎస్సార్సీపీ నాయకుడు విజయసాయిరెడ్డి సహా పలువురు ప్రకటించినప్పటికీ తదుపరి ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా పోలీసులు దానిని హత్యగా ధ్రువీకరించారు. కానీ విచారణ మాత్రం సజావుగా సాగడం లేదంటూ 2020 ఫిబ్రవరిలో హత్యకు గురైన వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ, కుమార్తె డాక్టర్ ఎన్. సునీతా రెడ్డి, అల్లుడు నారెడ్డి రాజశేఖర్ రెడ్డి తో పాటు మాజీ మంత్రి సి.ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి వంటి వారు ఏపీ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దర్యాప్తు వేగవంతం చేసేందుకు సీబీఐకి అప్పగించాలని కోరారు.కేసులో 2020 మార్చి 11న తీర్పు వెలువడింది. పిటిషనర్ల అప్పీల్ అంగీకరిస్తూ కేసు దర్యాప్తుని సీబీఐకి అప్పగించింది.వివేకా ఉదంతం వెలుగులోకి రాగానే 2019 మార్చి 15న నాటి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం 'సిట్' ను నియమించింది. అడిషనల్ డీజీ అమిత్ గార్గ్ నేతృత్వంలో సిట్ ఏర్పడింది. కానీ 2019 జూన్ 13న ఆర్సీ నెం.266/ఒడూ-ఎఎఎ/2019 ప్రకారం ఇద్దరు డీఎస్పీలు, ఏడుగురు ఇన్ స్పెక్టర్లతో పాటుగా ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో కడప ఎస్పీగా ఉన్న అభిషేక్ మహంతీ నేతృత్వంలో విచారణ జరుగుతుందన్నారు. మూడు బృందాలుగా ఏర్పడి 'సిట్' దర్యాప్తు కొనసాగించింది. 2020 ఫిబ్రవరి వరకూ దశల వారీగా విచారణ సాగింది. సుమారుగా 1,300 మంది సాక్షులను విచారించారు. ముగ్గురు అనుమానితులకు నార్కో టెస్టులు చేశారు. విచారణకు హాజరైన వారిలో వై.ఎస్. కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. ప్రస్తుతం బీజేపీలో ఉన్న సి.ఆదినారాయణ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీగా పనిచేసిన బీటెక్ రవితోపాటుగా వివేకాకు చికిత్స చేసిన సన్ రైజ్ ఆస్పత్రి వైద్యులు కూడా ఉన్నారు.అడిషనల్ డీజీ స్థాయి అధికారి స్థానంలో ఎస్పీగా ఉన్న అధికారి అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభం కాగా, కొద్దికాలానికే మహంతి తొలుత సెలవులో వెళ్లి, తర్వాత తెలంగాణ క్యాడర్‌కు బదిలీ అయ్యారు. తదుపరి కడప ఎస్పీగా ఉన్న కే కే అన్బురాజన్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది.మరోవైపు ఈ కేసులో సీబీఐ విచారణ చేయాలని తొలుత ప్రతిపక్షంలో ఉండగా కోర్టులో పిటీషన్ వేసిన జగన్, తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత 2020 జనవరిలో ఆ పిటిషన్ ఉపసంహరించుకున్నారు.

**సాక్షుల మృతి, అప్రూవర్‌గా దస్తగిరి**

ఈ హత్య కేసులో సాక్షులుగా ఉన్న కే శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ 2న మరణించారు. ఆయన హఠాన్మరణం మీద అనుమానాలు వ్యక్తమయ్యాయి. హత్య కేసులో నిందితుడైన పరమేశ్వర్ రెడ్డికి మృతుడు శ్రీనివాసరెడ్డి తోడల్లుడు. 2022 జూన్ 9న గంగాధర్ రెడ్డి అనే మరో సాక్షి కూడా మరణించారు. ఈ కేసులో తనను సీబీఐ ఒత్తిడి చేస్తోందని ఆరోపించిన పది రోజులకే ఆయన చనిపోయారు.వివేకా హత్య తర్వాత తొలుత అక్కడికి వెళ్లిన వైద్యులు సన్ రైజ్ ఆసుపత్రికి చెందిన వారు. కాగా ఆ ఆసుపత్రి వైఎస్ జగన్ భార్య భారతి తండ్రి డాక్టర్ ఈసీ గండిరెడ్డిది. ఆయన 2020 మార్చి 3న మరణించారు.ఈ కేసు సీబీఐ చేతుల్లోకి వెళ్లిన తర్వాత నిందితుల్లో ఒకరైన షేక్ దస్తగిరి అప్రూవర్ గా మారారు. 2021 ఆగస్ట్ 31న ఆయన కడప జిల్లా ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వాంగ్మూలం ఇచ్చారు. వివేకానందరెడ్డి హత్యకు దారి తీసిన పరిస్థితులేమిటి? హత్యకు పథక రచన చేసిందెవరు? హత్యలో ఎవరెవరు పాల్గొన్నారు.. ఎలా హత్య చేశారు? హత్య అనంతరం "కేసును తప్పుదారి పట్టించేందుకు" ఎలాంటి బలవంతపు తప్పుడు ఆధారాలు సృష్టించారు వంటి వివరాలన్నీ దస్తగిరి కోర్టు ముందు చెప్పినట్లుగా వెలుగులోకి వచ్చిన ఆయన వాంగ్మూలం పత్రాల్లో ఉంది. సీబీఐ కూడా దస్తగిరి వాంగ్మూలాన్ని రికార్డు చేసింది."2019 ఫిబ్రవరి 10న సునీల్ యాదవ్ నన్ను గంగిరెడ్డి ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ గంగిరెడ్డి నాతో.. 'బెంగళూరు భూమి సెటిల్మెంట్ విషయంలో వివేకానందరెడ్డికి డబ్బులు ఇవ్వనవసరం లేదు. వివేకాను నువ్వు చంపేయ్' అని తనతో చెప్పినట్టు దస్తగిరి వాంగ్మూలంలో ఉంది.అయితే, నేను ఆయన్ను చంపలేనని చెప్పాను. కానీ.. 'నువ్వొక్కడివే కాదు, నీతో మేమూ వస్తాం. దీని వెనుక పెద్దవాళ్లు వైఎస్ అవినాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, డి.శంకర్ రెడ్డి ఉన్నారు. ఈ హత్య చేస్తే శంకర్ రెడ్డి రూ. 40 కోట్లు ఇస్తాడు. అందులో నీకు రూ. 5 కోట్లు ఇస్తాం' అని గంగిరెడ్డి చెప్పారు. ఆ తరువాత సునీల్ యాదవ్ ద్వారా నాకు రూ. కోటి అడ్వాన్స్ ఇచ్చారు. అందులో రూ. 25 లక్షలు సునీల్ మళ్లీ ఇస్తానని తీసుకున్నాడు. మిగతా 75 లక్షలు నా స్నేహితుడి దగ్గర ఉంచాను. ఆ డబ్బులు ఉంచినందుకు ఆయనకు రూ. 5 లక్షలు కమిషన్ ఇస్తానన్నాను" అంటూ దస్తగిరి కోర్టుకి, సీబీఐకి తెలిపారు.

**సీబీఐ చార్జ్ షీట్‌లో కీలకాంశాలు**

సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లలో మొత్తం 24 మందిని నిందితులుగా చేర్చింది. అంతేగాకుండా అనేక ఆరోపణలు కూడా చేసింది. సుపారీ తీసుకుని హత్య చేయడం, ఆ తర్వాత ఆధారాలు చెరిపివేయడం సహా అంతా పెద్ద కుట్ర అంటూ పేర్కొంది.

అంతేగాకుండా కడప ఎంపీ సీటు విషయంలోనే వివాదం అంటూ కూడా సీబీఐ ఛార్జ్ షీట్ పేజ్ నెం. 14లో ప్రస్తావించింది.నేరుగా అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి తో పాటుగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న శంకర్ రెడ్డి మీద కూడా సీబీఐ అనుమానాలు వ్యక్తం చేసింది. సుప్రీంకోర్ట్ కి సమర్పించిన కౌంటర్ అఫిడవిట్ లో వీటిని పేర్కొంది.వివేకా కుటుంబీకుల ఆరోపణలు, సీబీఐ ప్రస్తావించిన అంశాలతో పాటుగా కొనసాగుతున్న విచారణలో లభించిన ఆధారాలతో తదుపరి చర్యలకు పూనుకునే అవకాశం ఉంటుంది. అయితే సీబీఐ ఏమేరకు ఈ కేసులో ఆధారాలు సేకరించగలుగుతుంది, వాటి ఆధారంగా ఎలాంటి చర్యలకు పూనుకుంటుందన్నది కీలకం. ఇప్పటికే నాలుగేళ్లుగా నానుతున్న కేసు ఎలాంటి మలుపులు తీసుకుంటుందన్న దానిని బట్టి ఇది రాజకీయంగానూ ప్రభావం చూపుతుంది.

## పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృత విభాగం అధ్యక్షులుగా బి.ఆర్ సుశీల్ కుమార్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి పల్నాడు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు నియమిస్తూ ప్రకటన జారీ చేసింది ఇందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులుగా నరసరావుపేట పట్టణానికి చెందిన సంరక్ష సొసైటీ అధ్యక్షులు బిఆర్ సుశీల్ ఎంటర్టైన్మెంట్స్ అధినేత బి.ఆర్ సుశీల్ కుమార్ ను నియమించారు. పట్టణ ప్రముఖులు సుశీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నాడిఎంకె పళనిస్వామిదే.. సుప్రీంకోర్టు స్పష్టం

(మొదటిపేజీ తరువాయి)

గతేడాది జూలై 11న జరిగిన అన్నాడిఎంకె జనరల్ కమిటీ సమావేశంలో పళనిస్వామిని పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అయితే ఈ ఎన్నిక చెల్లదంటూ పన్నీర్‌సెల్వం, జనరల్ కమిటీ సభ్యుడు వైరముత్తు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు పళని స్వామి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారంటూ తీర్పు ఇచ్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ పన్నీర్ సెల్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. డిసెంబర్ 2016లో ఎఐఎడిఎంకె అధ్యక్షులు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం అనంతరం ఇపిఎస్, ఒపిఎస్‌ల అధికార పోరు ప్రారంభమైన సంగతి తెలిసిందే.

## టీడీపీలోకి కన్నా లక్ష్మీనారాయణ

(మొదటిపేజీ తరువాయి)

అంతకు ముందు గుంటూరులోని తన నివాసం నుంచి కన్నా లక్ష్మీనారాయణ భారీ వాహన ర్యాలీతో పార్టీ ఆఫీసుకు వచ్చారు. రాష్ట్ర బీజేపీ నేతల వ్యవహారం నచ్చక కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన టీడీపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. మరోవైపు కన్నా చేరికతో టీడీపీ మరింత బలపడుతుందని అవుతుందని సీనియర్ నాయకులు అన్నారు.

## ఆర్ ఎస్ యు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**మహాసభ లోగో విడుదల చేసిన నాయకులు**

కడప రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఎనిమిదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాజంపేట పట్టణంలోలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో మహాసభల లోగోను ఆ పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ నాయుడు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ గత ఎనిమిది సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా రని తెలిపారు.అనంతరం రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా. పోలవరం నిర్మాణం. కడప ఉక్కు పరిశ్రమ. విశాఖ రైల్వే జోన్. దుగ్గరాజపట్నం పోర్ట్. కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్. వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడాల్. నిధుల లోటు భర్తీ. వెనుకబడిన జిల్లాలకు. ప్రాంతాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ కోసం రెవల్షనరీ విద్యార్థి సంఘం అనేక పోరాటాలు చేస్తూనే ఉంది.ఈ నేపథ్యంలో రెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఎనిమిదవ మహాసభలు ఈనెల 26, 27, 28 తేదీలలో మూడు రోజులపాటు ఒంగోలు పట్టణంలోని సిపిఐ భవన్ లో జరుగుతున్నాయి..

## ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్ పిఎను విచారించిన ఈడి



న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) గురువారం విచారించింది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఇడి విచారించిన సంగతి తెలిసిందే. లిక్కర్ పాలసీ రద్దు అనంతరం జరిగిన ఈ పాలసీలో పలు అవకతవరకలు జరిగాయంటూ దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈడితో పాటు సిబిఐలు వేర్వేరుగా విచారణ ఆరోపిస్తోంది. లైసెన్స్ రుసుము మాఫీతో పాటు మద్యం లైసెన్స్ హోల్డర్లకు అవసరమైన సహాయాలు అందించారని ఆరోపిస్తూ ఈడి, సిబిఐలు వేర్వేరుగా దర్యాప్తు చేపడుతున్నాయి. ఆప్ పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజరు నాయర్, ఇండోస్పిరిట్స్ చీఫ్ సమీర్ మహేంద్రులతో పాటు హైదరాబాద్‌కి చెందిన పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. తాజాగా మరోసారి సిసోడియాక సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే ఆదివారం ఆయన మరోసారి ఈడి ఎదుట హాజరుకావాల్సి వుంది.

## గెలిచేది ఖాయం..., అత్యధిక మెజార్టీ తేవడమే లక్ష్యం: జెసిఎస్ రీజనల్ కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి



చీరాల, ఫిబ్రవరి 23, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గంలో వైయస్సార్సీపి పట్ల ప్రజాదరణ చూశాక, ఎమ్మెల్యేగా వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు, ఎమ్మెల్యేగా గెలిచేది ఖాయ మని స్పష్టమైందని, అందులో ఎటువంటి సందేహం లేదని, కానీ అత్యధిక మెజారిటీ తేవడమే లక్ష్యంగా, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, జెసిఎస్ రీజనల్ కో- ఆర్డి నేటర్ రవీంద్రారెడ్డి పిలుపు నిచ్చారు.వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయితీలోని, ఆణుమల్లిపేట గ్రంధి వారి కళ్యాణతోరణంలో, వేటపాలెం మండలంపరిధిలోని, సచి వాలయ కన్వీనర్లు, గృహ సారధుల ఆత్మీయ సమావేశం వైసిపి చీరాలనియోజకవర్గ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిధిగా జేసీఎస్ రీజనల్ కో-ఆర్డినేటర్రవీంద్ర రెడ్డి, గౌరవఅతిధిగా చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి లు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, జేసీఎస్ రీజనల్ కో-ఆర్డినేటర్ రవీంద్ర రెడ్డి లు మాట్లాడుతూ, రాబోవు శాసన సభ ఎన్నికల్లో, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ ముఖ్య మంత్రిగా, చీరాల నియోజకవర్గ శాసనసభ్యుడిగా కరణం వెంకటేష్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించటం కోసం,నాయకులు, కార్యకర్తలు కలిసి, సమిష్టిగా కృషిచేయాలని కోరారు.గెలిచేది ఖాయమని, అత్యధిక మెజారిటీ రావటమే ముఖ్య మన్న ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వేటపాలెం ఆర్ బి కె ఛైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు,చీరాల ఆర్ బి కె ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మున్నంగి అరుణ్‌కుమార్, మాజీసర్పంచ్ చుండూ రు వాసు, మాజీసర్పంచ్ కట్టా గంగయ్య, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ బట్ట లీల, కొలుకుల వెంకటేష్, పృద్వి చంద్రమోహన్, అందే కృష్ణ, జమ్మి ప్రసాద్ రెడ్డి, వేటపాలెం వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ప్రిసైడింగ్ ఆఫీసర్ల బాధ్యత అత్యంత కీలకం.- ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు



చీరాల, ఫిబ్రవరి 23, ప్రజాపాలన : శాసనమండలి ఎన్ని కలలో, ప్రిసైడింగ్ ఆఫీసర్ల బాధ్యత అత్యంత కీలకమై నదని, జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు అన్నా రు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు, చీరాల పురపాలక సంఘం కార్యాలయంలో, ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికలలో బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై, అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని ఇన్ఛార్జి కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు సమర్థ వంతంగా నిర్వహించడానికి అధికారులు సంసిద్దంగా ఉండాలన్నారు. పి.ఓ.ల విధులు, పోలింగ్ సామగ్రి, ఎన్నికలముందు నిర్వహించాల్సిన ప్రక్రియ, బ్యాలెట్ బాక్సులు సీజ్ చేసే విధానంపై, అధికారులు అవగాహన పొందాలన్నారు. బ్యాలెట్ పత్రా ల వినియోగం, డిక్లరేషన్ ప్రక్రియ చాలా ముఖ్యమన్నారు. ఎన్నికలలో పి.ఓ.లు బాధ్యతగా వ్యవ హరించాల్సిన తీరుపై ఆయన అవగాహన కల్పించారు. ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని 13 మం డలా లలో, గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలననుసరించి, పి.ఓ. లు, ఏ.పి.ఓ.లు విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. ఎన్నికల సామగ్రి తరలించ డంలోనూ, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బ్యాలెట్ బాక్సుల వినియోగం, ఎన్నికలలో బ్యాలెట్ పత్రాల వినియోగం, డిక్లరేషన్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. టెండర్ బ్యాలెట్ వంటి అంశాలపై, అధికా రులు అవగాహన కలిగివుండాలన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల సామాగ్రి తరలింపు, ఎన్నికల తదుపరి బ్యాలెట్ బాక్సులను, అత్యంత భద్ర తల మధ్య తరలించాల్సి వుందన్నారు. ఎన్నికల విధివిధానాలపై, అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో చీరాల ఆర్. డి.ఓ. పి. సరోజి ని, బాపట్ల ఆర్.డి.ఓ. జి.రవీం దర్, పి.ఓ.లు, ఏ.పి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు తమ దైనందిన విధి నిర్వహణలో బాలల పరిరక్షణకై పాటుపడాలి: జిల్లా జడ్జి అరుణ సారిక

మచిలీపట్నం కలెక్టరేట్ : ప్రజాపాలన ఫిబ్రవరి 23: బాల బాలికలపై అకృత్యాల రక్షణ చట్టం, జువైనల్ జస్టిస్, కేర్, ప్రొటెక్షన్ 2015 యాక్ట్ పై నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్ ఇచ్చే శిక్షణపై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకొని పోలీసులు తమ దైనందిన విధి నిర్వహణలో బాలల పరిరక్షణకై పాటుపడాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ చైర్ పర్సన్, జిల్లా జడ్జి అరుణ సారిక ఆదేశించారు.జిల్లా పోలీస్ ఆఫీస్ మచిలీపట్నంలోని స్పందన కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఉదయం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి ఎల్ ఎస్ ఏ చైర్ పర్సన్, జిల్లా జడ్జి అరుణ సారిక పలువురుశిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.నేటి బాలలే రేపటి పౌరులు అనేది పాత నానుడని, నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అనేది నూతన ఒరబడి అనితొలుత అందరూ గ్రహించాలన్నారు. దేశ భవిష్యత్తును సంరక్షించుకోవాలంటే ఉన్నతమైన ఆశయాలు కలిగిన బాలబాలికలను వారి బాల్యం నుంచే తీర్చేదిద్దడం



అవసరమన్నారు. మన దేశ జనాభాలో దాదాపు 25 శాతం మంది చిన్నారులేఉన్నారన్నారు. మన ముందు తరం వారు బాలలు వారి పరిరక్షణ, అక్షరాస్యత తదితర విషయాలను దృష్టిలో ఉంచుకొనిరాజ్యాంగం ద్వారా బాల బాలికల ప్రయోజనాల కొరకు ఆర్టికల్ 15, 20, 21(ఏ), 23 (1), 24, 29 ల ద్వారా బాల బాలికలకుఉచిత నిర్బంధ విద్య, వారి ఆరోగ్య పరిరక్షణ, మానవ అక్రమ రవాణా నిషేధం తదితర అంశాల మీద కృషి చేశారన్నారు. ఇవేరాజ్యాంగ సూత్రాలను అనుసరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చట్టాలను సైతం రూపొందించారన్నారు.వాటిలో ముఖ్యంగా బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్య, వెట్టి చాకిరి నిర్మూలనచట్టం, చిన్నారులపై అకృత్యాల రక్షణ చట్టం (ఫోక్సో యాక్ట్), జువెనైల్ జస్టిస్ కేర్, ప్రొటెక్షన్ యాక్ట్ 2015 ఎంతో కీలకమైనచట్టాలని అన్నారు. ఈ రెండు చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ప్రాముఖ్యమైన సంగతని అన్నారు.మానవ అక్రమ రవాణా నిషేధిత చట్టం తీసుకురావడం ద్వారా బాల బాలికల సంక్షేమమే పరమావధిగా గౌరవసుప్రీంకోర్టు సంపూర్ణ బెహ్లోవ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్లు ఏర్పాటుఆవశ్యకతను తెలియజేస్తూ జిల్లా, గ్రామస్థాయిలో ఏర్పాటు చేయవలసిందిగా అత్యున్నత న్యాయస్థానం ఆదేశించడం జరిగిందన్నారు. తదనుగుణంగా స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్లు ( ఎస్ జె పి యు ) సంబంధించి శిక్షణా తరగతులుతరచ నిర్వహించాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలకు రాష్ట్ర న్యాయ వాధికార సంస్థ సూచన చేసిందని మేరకుపోలీస్ అధికారులకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్స్తెలియజేసే ఆయా అంశాలపై పరిజ్ఞానం విస్తృతంగా పెంపొందించుకొని విధి నిర్వహణలో బాలల హక్కుల పరిరక్షణకుపాటుపడాలని, జువెనల్ జస్టిస్ చట్టంపై పునశ్చరణను శిక్షణా కార్యక్రమంలో బాలల సంబంధిత చట్టాలతో పాటు జువెనైల్జస్టిస్ చట్టం కింద వారు పోషించవలసిన భూమిక, బాధ్యతలపై శిక్షణ పొందుతారని జిల్లా జడ్జి పేర్కొన్నారు. అనంతరం హెల్ప్ ఎన్టీవో కార్యదర్శి ఎన్ వి ఎస్ రామ్మోహన్ న్యాయశాస్త్రం. బాలల హక్కులపై ఐక్యరాజ్య సమితిసూచనలు జువెనైల్ జస్టిస్ అడ్మినిస్ట్రేషన్ కోసం యునైటెడ్ నేషన్స్ స్టాండర్డ్ మినిమమ్ రూల్స్ (ది బీజింగ్ రూల్స్) 1985గూర్చి. బాల్య నేరాల నివారణకు ఐక్యరాజ్యసమితి మార్గదర్శకాలు (రియాద్ మార్గదర్శకాలు), 1990 శిక్షణ కార్యక్రమంలోవివరించారు. తర్వాత చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు చీలి ముసలయ్య జువెనల్ జస్టిస్ యాక్ట్ 2015 రూల్స్గురించి వివరించారు. తర్వాత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కె. సువార్త బాలల సంక్షేమం ఉత్పన్నమయ్య సమస్యలుగూర్చి వివరించారు. జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి వి వరదరాజులు భారతీయ శిక్షాస్మృతి గూర్చి ఇండియన్ ఎవిడెన్స్యాక్ట్ రిలేటింగ్ చిల్డ్రన్ విట్నెస్ పై ప్రసంగించారు. సాయంత్రం మూడున్నర గంటల సమయంలో 'ఏక్తా బచపన్ ' అనే వీడియో చిత్రాన్ని ప్రదర్శించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. రామకృష్ణయ్య, జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్ విరామాంజనేయులు, డిప్యూటీ ఎస్పీ మాసుం బాషా, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి ఎస్ ఆర్ కె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా కె.శ్రీనివాసులు

బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి23: విద్యార్థుల్ల సృజనాత్మకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు చెప్పారు. స్థానిక బాపట్ల హైస్కూల్లో జిల్లా విద్యాశాఖ ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచిన ప్రాజెక్టులు విద్యార్థులను ఎంతగానో ఆకర్షించాయి. బాపట్లలోని వివిధ పాఠశాలల విద్యార్థులంతా ప్రదర్శనలోని ప్రాజెక్టులను తిలకించేలా అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు తయారుచేసిన 135 ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. ప్రాజెక్టుల ద్వారా కలిగే ప్రయోజనాలపై విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేస్తూనే వారి పరిజ్ఞానాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులలో ప్రశ్నించే తత్వం వచ్చినప్పుడే విజ్ఞానం మెరుగుపడుతుందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను వెలికితీయడానికి కృషి చేయాలన్నారు. చదువుకున్న అంశాలు ప్రయోగాల ద్వారా నిజజీవితంలో ఎలా వేలు చేస్తాయో విద్యార్థులు తెలుసుకునేలా చేయాలన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థి దశ నుంచే ప్రయోగాలు చేయడం ఎంతో అవసరమన్నారు. ప్రయోగాలు చేయడం ద్వారా విద్యార్థుల మేధో శక్తి, విజ్ఞానం మరింతగా అభివృద్ధి చెందుతాయన్నారు. మూస పద్ధతిలో చదువులు చెప్పడం మానాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రశ్నించే తత్వం అలవాడేలా విద్యార్థులను చైతన్య పరచాలన్నారు. అలాంటి వారిని మరింత ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో తొలిసారిగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలన్నారు. ప్రదర్శనలు చూడడం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం, సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతులు పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులలో సైన్స్ పరిజ్ఞానాన్ని మరింత పెంచడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పివి రామారావు చెప్పారు. విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులలో సైన్స్ పై మరింత అవగాహన కల్పించాలన్నారు. ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, హెల్త్ అండ్ క్లీన్లీనెస్, సాఫ్ట్ వేర్ యాప్స్, క్లైమేట్ అండ్ ఎన్విరాన్మెంట్ చేంజెస్, మ్యాథమెటిక్స్ మోడలింగ్ అంశాల ఆధారంగా విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులను మండల స్థాయికి, మండల స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులను జిల్లా స్థాయి ప్రదర్శనలో అవకాశం కల్పించామన్నారు. పదిమంది నిష్ణాతులైన శాస్త్రవేత్తలను న్యాయ నిర్ణయితలగా నియమించామన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి పంపుతామన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలను వెలికితీయడానికి నిష్ణాతులైన వారితో మూడంచెల ఎంపిక విధానాన్ని అమలు చేశామన్నారు. కౌశల్ క్విజ్ లో జిల్లా వ్యాప్తంగా 200 టీములతో పోటీపడి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాపట్ల ఉల్లిపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని రామారావు తెలిపారు.



రాష్ట్రస్థాయిలో 36 టీంలను ఓడించి ప్రథమ స్థానంలో నిలిచిన బాపట్ల జిల్లాకు చెందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ కిరణ్ కుమార్, ఎం.ఈఓ నాగేశ్వరరావు, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఎం శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
E-mail : ambedkarrajaneethimovement@gmail.com website : www.puleambedkarrajyadhikarasamithi.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా. బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు. ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సరాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా http://www.puleambedkarrajyadhikarasamithi.com/ వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
Contact No : 7660027683


## అత్యంత ఘనంగా రోటరీ వార్షికోత్సవ వేడుకలు

చీరాల, ఫిబ్రవరి 23, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, ఎన్.ఆర్.అండ్ పి.ఎం. హైస్కూల్ గ్రౌండ్ నందు, రోటరీ ఇంటర్నే షనల్ క్లబ్ 118 వ వార్షికోత్సవం(రోటరీ డే) రోటరీ ప్రతినిధులు,వాకింగ్ ప్రతినిధుల మధ్య, అత్యంత ఘనంగా నిర్వహించారు. రోటరీ వార్షి కోత్సవాన్ని పురస్కరించుకుని, కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, ఘనంగా వార్షికోత్సవ వేడు కలు జరుపుకున్నారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్య క్షులు డా.బాబూరావు, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పోలుదాసు రామ కృష్ణ , సి.హెచ్.బాలవెంకటేశ్వరరావు,అమరా వీరాంజనేయులు, వలివేటి మురళీకృష్ణ, చీరాల కృష్ణ మూర్తి, శీరామ్ రమేష్, జి.వై.ప్రసాద్, ప్రతాప్, చింతా రమేష్, తిరుపతిరావు, సుభాషిణి,రోటరీ, వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 24, ఫిబ్రవరి 2023

# ఉపాధ్యాయులు లేకుండా నాణ్యమైన విద్య ఎలా ?

విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయి కంటే మెరుగ్గా ఉన్నట్లు ఇటీవల విడుదలైన 'అసర్ నివేదిక-2022' తెలియజేసింది. పూర్వ ప్రాథమిక స్కూళ్లలో జాతీయ సగటుకు మించి ఎ.పి లో చిన్నారుల చేరిక వుండటం, బాలికల డ్రాపౌట్లు అతి తక్కువగా ఉండటం, ఆంగ్లం సామర్థ్యంలో జాతీయ సగటుకు మించి ఫలితాలుండడం మనం గమనించవచ్చు. జాతీయ సగటును మించి వున్నాం కదా అని సంతోషించేలోగా...ప్రైవేటు ట్యూషన్లకు డిమాండ్ పెరగడం కూడా నివేదికలో కన్పిస్తుంది. పైగా అభ్యసనా సామర్థ్యం తీవ్రంగా ప్రభావితమైందని ఈ నివేదిక తెలియజేసింది. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లపాటు పాఠశాలలు మూతపడడంతో అభ్యసనంలో గతంలో సాధించిన మెరుగుదల కూడా దెబ్బతిన్నట్టు నివేదిక పేర్కొంది. బాల బాలికల అభ్యసనా సామర్థ్యం చదవడంలోనూ, గణితం (కూడిక, తీసివేత, గుణించడం, భాగించడం)లోనూ 2012 స్థాయికి దిగజారింది. కచ్చితంగా ఒక దశాబ్ద కాలంపాటు వెనక్కు పోయామంటే కరోనా మహమ్మారి దెబ్బ తీవ్రత ఎంతలా వుందో విశదమవుతోంది. ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు ఎన్ని అతిశయోక్తులు చెప్పినా, ఈ ప్రమాణాలు, ప్రాతిపదికలు, గణాంకాలు శాస్త్రీయంగా, హేతుబద్ధంగా ఆ సమాజ స్థితిని నిర్ధారిస్తాయి. సమాజంలో విద్యారంగం ఎలా ఉందనేది అటువంటి ప్రమాణాలలో ఒకటి. ఆంధ్రప్రదేశ్ లోనూ అభ్యసన సామర్థ్యాలు 2012 సంవత్సరం స్థాయికి పడిపోవడాన్ని నివేదిక స్పష్టం చేసింది.

ప్రభుత్వం మాత్రం వినూత్న పథకాలతో విద్యావిప్లవం వచ్చిందని గొప్పగా ప్రకటించడం మనం చూస్తున్నాం. విద్యా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం ఖర్చు చేసిన బడ్జెట్ వివరాలను, విద్యార్థులకు అందజేసిన సంక్షేమ పథకాలను, వాటి వల్ల బడిలో చేరిన పిల్లల గూర్చి, మన బడి, నాడు-నేడు పథకంతో పాఠశాలల కార్పొరేట్ రూపాన్ని...గణాంకాలతో సహా ఆర్భాటంగా చెప్తారు. కానీ ఉపాధ్యాయుల నియామకాల గురించి మాత్రం స్పందించరు. ప్రతి సంవత్సరం డియస్సీ నిర్వహిస్తామన్న ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయరు. ఈ ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచిపోయినా, ఇప్పటికీ మెగా డియస్సీ నోటిఫికేషన్ ఇస్తారని ఎదురుచూస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. భారత పార్లమెంట్‌లో ప్రకటించిన అధికారిక లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 50,277 టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ కొత్తగా ఒక్క పోస్టు భర్తీ చేయలేదు. పైగా ఉన్న ఉపాధ్యాయులనే సర్దుబాటు చేసి, జీవో 117, 124 లను అనుసరించి పాఠశాలలను విలీనం చేసి పాఠశాలల సంఖ్యను కుదించడం వేగంగా జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో డియస్సీ నియామకాలు జరిగి సుమారు 5 సంవత్సరాలు అయ్యింది. 2018లో అప్పటి ప్రభుత్వం 7000 పోస్టులతో నిర్వహించింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విలీనం పేరుతో పాఠశాలల కుదింపు, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచడం ద్వారా ఉపాధ్యాయ పోస్టులను తగ్గించింది. గత ప్రభుత్వాల కాలంలో 1996, 1998, 1999, 2000, 2001, 2002, 2003, 2018 సంవత్సరాలలో వరుసగా డియస్సీలు నిర్వహించి లక్షా నలభై అయిదు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. అంటే ఇప్పుడు సర్వీసులో ఉన్న 70 శాతం మంది ఉపాధ్యాయులు గత ప్రభుత్వ హయాంలో నియమింపబడినవారే. ఈ ప్రభుత్వ హయాంలో ఈ నాటికీ ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ కాలేదంటే వీరి చిత్తశుద్ధిని శంకించాల్సిందే.


విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా అమ్మ ఒడి పథకం అమలు చేయడం, జగనన్న విద్యా కానుక పేరుతో ప్రతి విద్యార్థికి మూడు జతల యూనిఫాం, స్కూలు బ్యాగ్, పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, బూట్లు, సాక్సులు, బెల్టు, ఇంగ్లీషు డిక్షనరీ, ఈ సంవత్సరం ఎనిమిదవ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇవ్వడం, జగనన్న గోరుముద్ద నిజంగా విద్యార్థుల పాలిట వరం లాంటివే. పాఠశాల రూపురేఖల్ని మార్చడం, అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పన నిజంగా మెచ్చుకోదగినవే. కానీ విద్య కోసం బడ్జెట్ కేటాయింపులు చూస్తే మాత్రం ఎక్కడో వుంటాం. ఢిల్లీ ప్రభుత్వం 2022-2023 సంత్సరానికి తమ బడ్జెట్‌లో 23.50 శాతం కేటాయించి ప్రథమ స్థానంలో ఉంటే, ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో 12.70 శాతం కేటాయించి 21వ స్థానంలో ఉంది. బడ్జెట్ కేటాయింపుల పరంగా చూస్తే మన ప్రభుత్వం విద్యారంగానికి ఎంత తక్కువ కేటాయించిందో మనం గమనించవచ్చు. రూ. వేల కోట్లు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలకు తగిన సౌకర్యాలు కల్పించి నూతన హంగులు సమకూర్చినప్పటికీ విద్యార్థులకు పాఠాలు బోధించడానికి ఉపాధ్యాయులను నియమించకపోతే విద్యా నాణ్యత పెరిగేనా? విద్యా విప్లవం వచ్చేనా ?

కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2022ను దేశంలోనే అత్యుత్సాహంతో మొట్టమొదట అమలు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. తరగతుల విలీనంతో గ్రామగ్రామాన ప్రాథమిక పాఠశాలలు అల్లకల్లోలమయ్యాయి. ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న పాఠశాలలను విలీనం చేసిన ప్రభుత్వం, మళ్ళీ పది మందికన్నా తక్కువ విద్యార్థులున్న పాఠశాలల విలీనానికి పూనుకున్నది. ఉపాధ్యాయులకు అనవసరమైన పనులు అప్పగించడం ద్వారా వారిని మరింత ఒత్తిడికి గురిచేస్తున్నది. పిఆర్‌సి ఆందోళన తర్వాత ఉపాధ్యాయులపై కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు భావిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా సొంత ఫోన్ల ద్వారా అటెండెన్స్ వేయడం, బాత్‌రూముల ఫోటోలు అప్‌లోడ్ చేయడం, మధ్యాహ్న భోజనం పదార్థాలు అలాగే భోజనం చేస్తున్న విద్యార్థుల ఫోటోలు అప్‌లోడ్ చేయడం, మార్కులు ఆన్‌లైన్ చేయడం వంటివి బోధనా సమయాన్ని హరించేవే. దీనికి తోడు ఆకస్మిక తనిఖీలతో ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేయడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం పాఠశాలల విలీనం, ఉపాధ్యాయ పోస్టుల కుదింపుల విషయంలో పునరాలోచించడం అవసరం. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ముందడుగు వేయాలి. ఎన్నికలకు ముందు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడం కాకుండా...వెంటనే డియస్సీ నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకటించాలి. విద్యార్థులకు తగినంతమంది ఉపాధ్యాయులు లేకుండా విద్యారంగంలో సంస్కరణలు సాధ్యం కావని, సఫలీకృతం కావని ప్రభుత్వం గుర్తించాలి.

# కవి+సంస్కర్త = కృష్ణశాస్త్రీయం

## దేవులపల్లి కృష్ణశాస్త్రి వర్ధంతి సందర్భంగా అక్షర నివాళులు.

అతడొక కవి, భావ కవి, తెలుగు సినిమా గేయ కవి, సరళ పద సంపద కవి, ప్రకృతి అనుభూతి కవి, నాటక రచయిత, అనువాదకుడు, పాఠక, ప్రేక్షక అభిమాన కవి అంతేకాదు అతడొక సంఘజీవి, సంస్కర్త, సామాజిక అంతరాల సంఘర్షణలపై సంస్కరణోద్యమకారుడు అతడే దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి. నిజానికి కృష్ణశాస్త్రి అంటే భావ కవిగా తెలుగు సాహితీ ప్రపంచానికి పరిచయం అక్కరలేని పేరు. కానీ వారు ఉన్నత భావాలు కలిగిన గొప్ప సంస్కర్తగా కూడా గుర్తు చేసుకోవటం మన బాధ్యత. అచ్చతెనుగు భాషపట్టు, స్వచ్ఛమైన మల్లెపూ వర్ణ శోభిత పంచెకట్టు, ఆనగువెూము సుందర రూపం ఆయనలోని ప్రత్యేకత. కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గర రామచంద్రపాళెంలో ఒక సత్రాబ్రాహ్మణ పండిత కుటుంబంలో 1897 నవంబర్ ఒకటో తేదీన జన్మించారు. భార్య రాజహంస, కొడుకు సుబ్బరాయ శాస్త్రి (బుజ్జాయి), కూతురు సీత. వీరి తండ్రి, పెదనాన్న లు గొప్ప పండితులు. అందుకే వీరింట్లో సాహిత్య గోష్టులతో ఎప్పుడూ కళకళలాడేది. వీరు పిఠాపురం లోని ఆస్థాన కవుల కుటుంబ సాహిత్య వారసత్వ ప్రభావంలో పెరిగారు, కృష్ణశాస్త్రిలో చిన్నప్పటి నుండే రచనలు చేయడం బాగా అలవడింది. పిఠాపురంలో హైస్కూల్ విద్యలో వున్నప్పుడే అక్కడి గురువులచే ఆంగ్ల సాహిత్యంపై అభిరుచి కలిగేలా చేశారు. విజయనగరంలో డిగ్రీ పూర్తి చేశాడు. పెద్దాపురం లో మిషన్ హై స్కూల్ లో ఉపాధ్యాయులు గా చేరారు. అప్పటి సమాజంలో కుల ఆధిపత్యం ప్రభావాలు ఎక్కువగా ఉండేవి. భాషా వాదం, బ్రహ్మ సమాజ ఉద్యమాలు బలంగా ఉండేవి. అప్పటికే ఉద్యోగం చేస్తున్నా, సమాజం వైపు కూడా ఆలోచన చేశాడు. అందుకే బ్రహ్మ సమాజం లో చురుకుగా పాల్గొన్నారు. అయితే చేస్తున్న అధ్యాపక వృత్తిని కూడా వద్దనుకున్నారు, పూర్తికాలం బ్రహ్మసమాజం కార్యక్రమాలలో పాల్గొన్నారు. మరోవైపు సాహిత్య రచనలు కూడా చేస్తుండేవారు. అనుకోకుండా, 1920లో కృష్ణశాస్త్రి బెజవాడ నుండీ బళ్ళారికి రైలులో ప్రయాణం చేస్తూ, చుట్టూ వున్న చెట్లు, ప్రకృతిని చూస్తూ ప్రేరణ పొందారు. అదే స్ఫూర్తి తో 1922లో 'కృష్ణపక్షం ' అనే అద్భుతమైన కావ్యం వెలువరించారు. వ్యక్తిగత జీవితం : వివాహమైన కొద్ది కాలానికే సతీమణి మరణించింది. అప్పటి నుండీ రచనల్లో విశాదం చోటుచేసుకుంది. అప్పటికి ఇంకా పాతికేళ్ల వయస్కుడే కావడం చేత, మళ్ళీ పెళ్లి చేసుకున్నారు. తిరిగి పిఠాపురం హైస్కూల్ లో అధ్యాపకునిగా చేరారు. వీరిలో ఆధునిక పాశ్చాత్య సాహిత్య ప్రభావం బాగా ఉండేది. ఆయా సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. వీరిలో వున్న ఆధునిక భావాలు, పిఠాపురం రాజాగారికి నచ్చలేదు. కృష్ణశాస్త్రి మళ్ళీ ఉద్యోగానికి రాజీనామా చేశారు. సంఘ సంస్కర్తగా : ఆంగ్ల, ఆధునిక సాహిత్య అధ్యయనం, వాటి తీరుతెన్నులతో పాటు, తన చుట్టూ ఉన్న అసమానతల భారతీయ సమాజ వివక్షతల వైపు బాగా పరిశీలన చేశాడు. ఎంతో మదనపడ్డారు. ఈ అమానవీయ వివక్షతలను చూస్తూ భరించలేక, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం నడుం బిగించాడు. పిఠాపురం లో ఒకవైపు అంటరాని తనం, మరోవైపు కళావంతులు, వేశ్యవృత్తి విశృంఖలంగా ఉండేవి. అక్కడున్న హరిజన వసతి గృహం వారితో పరిచయం ఏర్పరచు కున్నారు. అక్కడినుండే హరిజనోద్ధరణ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ హరిజనులతో కలసి సహపంక్తి భోజనాలు చేసేవారు. అట్లాగే కళావంతులు, వేశ్యవృత్తి నిర్మూలన కోసం, వారిలో చైతన్యం తెచ్చి, వారికి పెళ్లిళ్లు



జరిపించి సమాజ స్రవంతిలో వారు కలసి పోయేందుకు ప్రయత్నం చేశారు. వారిజీవితాల్లో మార్పు తెచ్చాడు. అందుకోసం 'వేశ్యా వివాహ సంస్థ' నూ ఏర్పాటు చేశారు. ఎందరో కళావంతులకు పెళ్లిళ్లు జరిపించారు. బ్రాహ్మణీయ సమాజంలో, ఆచారాలు, కట్టుబాట్లనూ దిక్కరించి కృష్ణశాస్త్రి చేస్తున్న సంస్కరణలపై కుటుంబం, బంధువులు తీవ్రంగా వ్యతిరేకించింది, తమ కులం నుండీ వెలివేశారు. అయినా సరే తన సిద్ధాంతాలకు కట్టుబడే వున్నారు. 1933-41 మధ్యకాలంలో కాకినాడ లో మళ్ళీ అధ్యాపకులుగా ఉద్యోగంలో చేరారు. 1945లో సాహిత్య ప్రయోక్త గా ఆకాశవాణి లో చేరారు. ఇక్కడినుండి అనేక గేయాలు, నాటికలు రాసి, ప్రసంగాలు అందించేవారు.

సాహితీ వేత్తగా : కృష్ణశాస్త్రి కవితా ప్రస్థానంలో 1920 లో 'కృష్ణ పక్షం ' తెలుగు సాహిత్యంలో ఓ ప్రధాన కావ్యం గా పేర్కొనవచ్చు.

1922లో భార్యా వియోగం తర్వాత "ఊర్వశి " అనే వేదనా భరిత ఖండకావ్యం రచన చేశారు.

1929 లో శాంతి నికేతన్ సందర్శించి, ప్రముఖ బెంగాలీ రచయిత 'రబింద్రనాథ్ ఠాగూర్ ' ను కలసిన తరువాత, తన సాహిత్య రచనల్లో అనేక మార్పులు చేసుకున్నారు.

అనువాద రచనలో గోదాదేవి రాసిన తమిళ 'తిరుప్పావై' ని తెలుగులోకి అనువదించారు. ఇంకా ఇతర అనువాద రచనలు చేశారు. భారత మాతను కీర్తిస్తూ రాసిన దేశభక్తి గీతం " జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్యధాత్రి " ప్రతి భారతీయుల మనస్సుల్లో కదలాడుతుండేది. వీరి రచనల్లో అనేక ప్రక్రియల్లో భాగంగా .. భావ కవిత్వంతో పాటు నాటికలు, భక్తి నాటికలు, కథలు, వ్యాసావళి, దేశభక్తి గీతాలు, శృంగార నాటికలు, యక్షగానాలు, సంగీతరూపకాలు, అనువాదాలు, ఇంకా 'సినిమా పాటలు' ఎన్నో రాసి సాహిత్య లోకంలో తనదొక చరిత్ర సృష్టించారు కృష్ణశాస్త్రి.

సినీ గేయ రచయితగా :

'ఆంధ్రా షెల్లీ ' గా పిలువబడే దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి 1951లో బి.ఎన్. రెడ్డి గారి ప్రోత్సాహంతో గొప్ప కళాత్మక చిత్రం శకపురుషుడు నటరత్న, ఎన్టీఆర్, భానుమతి నటించిన "మల్లీశ్వరి' వంటి తెలుగు సినిమాకు స్క్రిప్ట్, పాటల రచనతో సినిమా రంగంలో 'కలంమోపాడు" ఈ చిత్రానికి సాలూరి రాజేశ్వరరావు గారి సంగీత సారథ్యంలో, ఎలాంటి పాశ్చాత్య వాయిద్యాలను వాడకుండా, కేవలం భారతీయ వాయిద్యాలతోనే, కృష్ణశాస్త్రి గారి సుమధుర సాహిత్యానికి స్వరాలందించారు. సినీ పరిశ్రమలో ఇదొక రికార్డు. ఈ సినిమా "ఆల్ టైమ్ఇండియన్ క్లాసిక్ " గా నిలిచిన ఏకైక చిత్రం. తొలి చిత్రానికే పరిశ్రమ, ప్రేక్షకులు నీరాజనం పలికారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శించి, గొప్ప పేరు తెచ్చుకుంది. ఇలా తొలి చిత్రంతోనే సినిమా పాటల రచనలో తనదొక ప్రత్యేక ఒరవడి సృష్టించారు. ప్రకృతిలో, ఊహల్లో శృంగారం, విరహంలో, ఇంకా భక్తిలో దేశభక్తిలో ఇలా అనేక భావాలు చక్కని పదాల కూర్పుతో అందంగా పలికించారు.

సినిమా సాహిత్యం :

సినిమా పాటల రచయిత గా 1950 నుండీ 80 వ దశకం వరకూ వందలాది పాటలకు జీవం పోశారు.

1951 మల్లీశ్వరి - ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవు..

1957లో భాగ్యరేఖ - నీవుండే దాకొండపై నాసామీ..

1959 రాజమకుటం - సడిసేయకో గాలి.. సడి సేయబోకే...

1967 సుఖ దుఃఖాలు - ఇది మల్లెల వేళ యనీ...

1969 ఏకవీర - ప్రతిరాత్రి వసంత రాత్రి, 1970 మాయనిమమత - రానిక నీకోసం సఖీ రాదిక వసంతమాసం

1973 భక్తతుకారాం - ఘనా ఘన సుందరా.. 1975 బలిపీఠం - కుశలమా నీకు

1975అమెరికా అమ్మాయి - పాడనా తెలుగు పాట..

1975 చీకటి వెలుగులు - చీకటి వెలుగుల కౌగిటిలో.. 1978సీతామాలక్ష్మి - మావి చిగురు తినగానే.. 1978 శ్రీరామ పట్టాభిషేకం - ఈ గంగకెంత దిగులు

1979గోరింటాకు - గోరింటా పూచింది కొమ్మ లేకుండా... 1979కార్తీకదీపం - ఆరనీకుమా ఈ దీపం...

1983మేఘసందేశం - ఆకులో ఆకునై పువ్వులో పువ్వునై

మరికొన్ని పాటలు... ఎవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకు, నాపేరు బికారీ నాదారి ఎడారి, చేసిన పాపం నీది, నేలతో నీడ అన్నది, రావమ్మా మహాలక్ష్మి రావమ్మా, చుక్కలతో చెప్పాలని ఏమని, మనిషైతే మనసుంటే, ముందు తెలిసెనా ప్రభూ.. మనసున మల్లెల మాలలు.. వంటి విభిన్న ఆరోగ్యకర గీతాలెన్నో రచన చేసి ప్రేక్షకులు, ప్రభుత్వంచే ప్రశంసలందు కున్నారు. 1978, 1982 లో ఉత్తమ గీత రచయిత గా,

1975 ఆంధ్ర విశ్వ విద్యాలయం వారిచే కళాప్రపూర్ణ, 1976లో పద్మభూషణ్ వంటి అత్యున్నత భారత పురస్కారం, 1978లో సాహిత్య అకాడమి అవార్డులు అందుకున్నారు. 1964 లో అన్నమయ్య జయంతి ఉత్సావాల్లో పాల్గొని, ప్రసంగ పాఠం చదివే ప్రయత్నంలో కృష్ణశాస్త్రి గొంతుక బొంగురు పోయింది. తనవెంట వచ్చిన రజనీకాంతరావు గారిచే తన ప్రసంగాన్ని చదివించారు. వైద్య పరీక్షలకోసం మద్రాసు వెళ్లి చూపించగా, 'గొంతు కాన్సర్ ' అని తేలింది. అప్పటినుండి 16ఏళ్ళ పాటు తన గొంతు మూగబోయింది. మాట రాక పోయినా 'పాట'వదలక, అక్షరంబాట పట్టినాడు. మౌనంగానే మాట్లాడినాడు. అలాగే ఎన్నో సినిమాలకు పాటలు, రేడియోకి లలిత గీతాలు రాసిచ్చాడు. దాదాపు 16 సంవత్సరాలు మూగ గొంతుకతోనే ఎంతో ఆత్మ విశ్వాసం తో జీవించారు . 1980 ఫిబ్రవరి 24 తన 'శ్వాస మూగపోయి' కలంఆగి, కాలంతో కలసి పోయేవరకు తన జీవితాన్ని కొనసాగించారు. దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రిది ఉన్నత విలువలతో కూడిన జీవితం అటు సాంఘిక సంస్కర్తగా, ఇటు సాహితీవేత్తగా నాటికీ, నేటికీ, రేపటి తరాలకూ, ఆధునిక సమాజానికీ ఎంతో స్ఫూర్తి దాయకం. నేటికీ మారని సాంఘిక అంతరాల నిర్మూలన కోసం, అంతరించి పోతున్న మానవతా విలువల పునరుద్దరణ కోసం, కృష్ణశాస్త్రి చేసిన ఉద్యమాలు రచనలే స్ఫూర్తి గా తీసుకుని, వారి జీవిత పాఠాన్ని, సామజిక బాధ్యతగా, ప్రభుత్వం వారు విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధిస్తే విద్యార్థులలో చక్కని జాతీయ భావనలు వెల్లివిరుస్తాయి, అట్లాగే తెలుగు సాహితీలోకం కూడా వారి జీవితాన్ని, సాహిత్యాన్ని ఆచరిస్తూ, వారి అడుగు జాడల్లో నడిచి, వారి సమున్నత ఆశయాల సాధన కోసం పునరంకితమైతే, జయంతి, వర్ధంతులకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుంది. అపుడే మనం 'కృష్ణ పక్షం'గా ఉన్నట్లు! కృష్ణశాస్త్రికి వారసులం అయినట్లు!!

**దాసన్నగారి కృష్ణమూర్తి**
**అనంతపురము**

# కవయిత్రి వీలునామా !

నేను పోయినప్పుడు
ఓ కాగితాన్ని కప్పండి
రాసుకోడానికి పనికొస్తుంది
మట్టిలో కప్పెట్టకండి
మరీ గాలాడదు
పురుగూ పుట్రా ఉంటారు!
పెన్సిలు, రబ్బరు, కర్చీఫ్
బ్యాగులో ఉండేలా చూడండి
సెల్ మర్చిపొయ్యేరు
బోర్ కొట్టి చస్తాను
దండలు గిండలు వెయ్యకండి
నాకు ఎలర్జీ!
పసుపు గట్రా పూసి
భయంకరంగా మార్చకండి
పిల్లలు ఝడుసుకుంటారు
పైగా నన్ను గుర్తుపట్టాలి కదా
పుణ్యస్త్రీ, పాపపు స్త్రీ అని
పేర్లు పెట్టకండి
నాకు చిర్రెత్తుకొస్తుంది
నా సామాన్లన్నీ పడేయకండి
అడిగినవాళ్లకు ఇచ్చేయండి
మంగళవారమైనా సరే,
పాడెకు కోడిపిల్లను కట్టి హింసించకండి
ఇప్పుడైనా నా మాట నెగ్గనియ్యండి
డ్యాన్సులాడి లేట్ చెయ్యకండి
ఏదైనా టైం ప్రకారం జరగాలి
కాస్త చూసి తగలబెట్టండి
పక్కన మొక్కలుంటాయేమో!
బడికి ఇన్ఫామ్ చెయ్యండి
వాళ్లు సెలవిచ్చుకుంటారు
దేనికీ ఇబ్బంది పడకండి
కొట్లో ఖాతా ఉంది
పిట్టకు పెట్టేదున్నా లేకున్నా
అన్ని రోజులూ అందరూ ఇక్కడే ఉండండి
మళ్లీ మళ్లీ చస్తానా ఏంటి ...
పనిలో పని
కాష్టం దగ్గర
కవిసమ్మేళనం పెట్టండి
నేనూ ఉ(వి)న్నట్టుంటుంది!

**భైరి ఇందిర**



## సర్రాజుకు ఎమ్మెల్యే గ్రంధి నివాళులు



భీమవరం, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు అంటే ఒక ధైర్యం అని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మైకాసురుడా అని సర్రాజును ఆటపట్టించే వారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు. గురువారం సర్రాజు స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్రాజు కుమారులైన వెంకట శ్రీనివాసరాజు (వాసు), యుగంధర్ నాగవర్మ (వర్మ) లను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరం కలిసి ఒకేసారి అసెంబ్లీలో అడుగు పెట్టామని, అభివృద్ధి పరంగా ఆనాడు ఆయన ఉండి నియోజకవర్గాన్ని, తాను భీమవరం నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే విధంగా కలిసి పనిచేసామని అన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరితో కూడా కలిసిపోయే మనస్తత్వం గల సర్రాజు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ప్రజల గుండెల్లో మాత్రం చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వెంట రెండవ పట్టణ జెసిఏ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు (తాతరాజు), తోట భోగయ్య తదితరులున్నారు.

## పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణమూర్తి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడిగా నరసరావుపేట పట్టణానికి చెందిన కర్నాటి కృష్ణమూర్తిని నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ప్రకటన విడుదల చేశారు.అనంతరం గౌరవ శాసనసభ్యుల డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డినిమర్యాదపూర్వకగాకలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్రాజుకు మంత్రి కొట్టు ఘన నివాళి



భీమవరం, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : గుండెపోటుతో ఇటీవల హఠాన్మరణం చెందిన ఉండి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు కుటుంబ సభ్యులను ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం పరామర్శించారు. పట్టణంలోని సర్రాజు స్వగృహంలో ఆయన చిత్రపటానికి మంత్రి కొట్టు సత్యనారాయణ పూలమాలలువేసి గ్రామ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాతపాటి సర్రాజుతో తనకున్న అనుబంధాన్ని మంత్రి కొట్టు సత్యనారాయణ గుర్తు చేసుకున్నారు. అనంతరం వారి కుమారులు వాసు, నాగ వర్మలకు ధైర్యం చెప్పి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కృష్ణాజిల్లాలో టిడిపి నేత కొనకళ్ళ నారాయణరావు కొల్లు రవీంద్ర హౌస్ అరెస్ట్



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన ఫిబ్రవరి 23: గురువారం మచిలీపట్నం తెలుగు దేశం పార్టీ నాయకులను అన్యాయం గా హౌస్ అరెస్ట్ లు చేశారు. కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ,గన్నవరంలో వైసిపి రౌడీ మూకలు నియోజవర్గ కార్యాలయంలో చొరబడి చేసిన విధ్వంసంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలమీద నాన్ బెయిల్ కేసులు సొంత బాబాయ్ హత్య కేసులో రాష్ట్ర పోలీసు వారు నిజాలు తీర్చలేక పోయారు గాని సిబిఐ ద్వారా రోజు రోజుకు నిజాలు బయటకు వస్తున్నాయి. ఈరోజు తెలుగుదేశం పార్టీ వారిపైన అక్రమ కేసులు పెడతానికి నాన్ బెల్ కేసులు పెడతానికి రాష్ట్ర పోలీస్ వారు ముందుకు వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించిన వారి పైన కేసులు పెట్టడం వల్ల కాక ఈరోజు తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కేసు పెట్టడం పోలీస్ వారి పక్షపాత ధోరణికి నిదర్శనం. సీఐ కనకరాజు తలకు గాయాలు అవడానికి కారణమైన వారు ఎవ్వరో ప్రపంచానికి మొత్తానికి తెలుసని, గంటన్నర సిసి టివి ఫుటేజ్ ఉందని వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఎస్పీ సుమోటో కేసుగా బుక్ చేసి చర్యలు తీసుకుంటున్నాము అని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని, రాత్రి నేను 5 ఫిర్యాదులు ఇచ్చి రసీదు తీసుకోవడానికి నాకు గంటన్నర టైం పట్టిందని పోలీసు వ్యవస్థ ఇంత దారుణంగా మారిందని ఇప్పటినుండి అయినా పోలీసులు నిష్పక్ష పాతంగా వ్యవహరించి న్యాయం చేయాలని అన్నారు.

## నరసరావుపేటలో స్పోర్ట్స్ డెక్ నూతన ప్రారంభోత్సవం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లాలోని నరసరావుపేట డీ.ఎస్. ఏ స్టేడియంలో బుధవారం సాయంత్రం స్పోర్ట్స్ డెక్ (ప్రైవేట్ స్పోర్ట్స్ ఎరీనా) నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, నరసరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ డక్ కోర్టును ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి ఉత్సాహంగా పలు క్రీడలను ఆడి అందర్నీ ఆశ్చర్యలో ముంచేత్తారు.పట్టణంలో బైపాస్ రోడ్డు వద్ద రిలయన్స్ పెట్రోల్ బంక్ నందు హుండై షోరూం ఎదురు కంజుల రామలింగారెడ్డి (శ్రవంత్ ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కారసాని శ్రీనివాస్ రెడ్డి భారత క్రికెట్ జట్టు అండర్ 19 వైస్ కెప్టెన్ రషీద్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ మిట్టపల్లి రమేష్ ,ఎమ్మార్వో రమణ నాయక్ ,మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఖాజావలి , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్, కె.పి రంగారావు,నిడమనూరి సురేంద్ర, కంజుల రామకోటి రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత పాల్, పలువురు ప్రముఖ డాక్టర్లు నాయకులు చేతుల మీదుగా పట్టణంలోనే మొట్టమొదటి సారిగా అతిపెద్ద స్పోర్ట్స్ డెక్ ను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భారత క్రికెట్ జట్టు అండర్ 19 వైస్ కెప్టెన్ రషీద్ తదితరులు కార్యక్రమంలో ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో క్రీడలకు అత్యంత ప్రాధానమిస్తున్నామన్నారు. ప్రభుత్వ సహకారంతో అమలు చేస్తున్న క్రీడా కార్యక్రమాలు, పథకాలు ప్రోత్సాహక అంశాలను కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రస్తావించారు. సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ మీడియా సమావేశం



విజయవాడ ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) పూజిత కాన్ఫరెన్స్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జాయింట్ ఆక్షన్ కమిటీ సమావేశం జరిగినది రెవెన్యూ డిపార్ట్మెంట్ కి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తరగతుల ఉద్యోగులు పాల్గొన్నారు.ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంఆధ్వర్యంలో, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేయడం అభ్యంతరకరమని, దీనివలన ఉద్యోగులు మనోభావాలు దెబ్బ తిన్నవని, ఉద్యోగుల సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర తేల్చుకోవాలి తప్ప సదరు చర్య కేవలం పబ్లిసిటీ స్టంట్ మాత్రమేనని, మరియు అనాలోచిత ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతీసే చర్యగా భావిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుండి ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ జేఏసీ తప్పు కుంటున్నదని తెలియజేస్తున్నాం, ఇక నుండి మాకు ఏపీజిఏతో ఎటువంటి సంబంధం లేదు అని ముక్తకంఠంతో రెవెన్యూ డిపార్ట్మెంట్ 23 జిల్లాల అధ్యక్షులు సభ్యులు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ కి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల మంది వీఆర్ఏలకు వీఆర్వోలుగా, వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా, అలాగే అన్ని తరగతుల రెవెన్యూ ఉద్యోగులకు పదోన్నలు కల్పించినది, మరియు ఇటీవలన ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 66 మంది తాసిల్దార్లకు డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతులు కల్పించినది, ఏపీ జి ఈ ఏ చర్యల వలన ఉద్యోగులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున, ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండవలసిందిగా కోరుతున్నాం, సదరు సమావేశంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ కి సంబంధించిన వీఆర్ఏ నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు అన్ని తరగతులు ఉద్యోగులు, రాష్ట్ర రెవెన్యూ జేఏసీ చైర్మన్ వివిస్ దివాకర్, కన్వీనర్ ఎస్ వెంకటేశ్వరరావు, వీఆర్ఏ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి ధైర్యం, డైరెక్ట్ వీఆర్ఏ రాష్ట్ర అధ్యక్షులు పి జోసెఫ్, రెవిన్యూ కంప్యూటర్ల సంఘం అధ్యక్షులు సూరిబాబు, గ్రామ రెవెన్యూ అధికారుల సంగం నాయకులు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు .

## 2 సం.ల సర్వీస్ పూర్తి చేసిన గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులు అందరికీ పరీక్షలతో సంబంధం లేకుండా రెగ్యులర్ టైం స్కేల్ ఇవ్వాలి: మీగడ వెంకటేశ్వర రెడ్డి



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులు కు అందరికీ రెగ్యులర్ టైం స్కేల్ ఇవ్వాలనీ పి డి యాఫ్ గ్రాడ్యుయేట్ యం ఎల్ సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.పాకాల కి యం ఎల్ సి ఎన్నికలు క్యాంపెయిన్ లో వచ్చిన వీరు విలేఖరులతో మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులుకు ప్రభుత్వం నిబంధనలు కు విరుద్ధంగా పరీక్షల పేరుతో 2సం సర్వీస్ పూర్తి చేసినా రెగ్యులర్ టైం స్కేల్ ఇవ్వకపోవడం గర్హనీయం అన్నారు.రెండు సం ప్రొబేషనరీ కాలంలో రెండు ఇంక్రిమెంట్ లు ఇవ్వకుండా వారికి ఆర్థిక నష్టం చెయ్యడం సరికాదు అన్నారు.సచివాలయం ఉద్యోగులు కు ప్రమోషన్ ఛానెల్ ఏమిటో నేటికీ ఉత్తర్వులు ఇవ్వకపోవడం సరికాదు అన్నారు. జూనియర్ లైన్ మెన్ విధులు , సమయపాలన విషయంలో స్పష్టత లేక ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళ పోలీసులు ఐ సి డి సి కి చెందుతారా,లేక హెూం డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహించాలా స్పష్టత లేదు.గ్రామ సర్వేయర్లు చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నారు.ఇక ఇంజనీరింగ్ అసిస్టెంట్ లలో ప్రమోషన్ ఛానెల్ ఏమిటో ఎవరికీ తెలియదు.వార్డ్ శానిటరీ సెక్రటరీ నిర్దిష్ట పని వేళలు ప్రకటించాలి. పంచాయతీ కార్యదర్శి కి డి డి ఓ అధికారాలు ఇస్తున్నట్లు ప్రకటించారు కానీ ఆచరణలో లేదు అన్నారు. యస్ ఎస్ ఎ లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు సి ఆర్ పిలు,అకౌంటెంట్ లు, యం ఐ సి లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐ ఈ ఆర్ టి టీచర్లు,క్రాఫ్ట్,పి ఈ టి టీచర్లు కు జీతాలు పెంచాలి. ఈ సమస్యల పరిష్కారం కోసం నేను చిత్తశుద్ధితో కృషి చేస్తాను కావున సచివాలయం ఉద్యోగులు,యస్ ఎస్ ఎ లో పనిచేసే గ్రాడ్యుయేట్ ఉద్యోగులు అందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుచున్నాను అని ప్రకటించారు.

## ఘనంగా ఎర్రం నాయుడు 66వ జయంతి



గుడివాడ : (ప్రజాపాలన ప్రతినిధి)టిడిపి సీనియర్ నాయకులు ఎర్రం నాయుడు 66 జయంతి వేడుకలను టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, కార్యదర్శి పోలాసి ఉమామహేశ్వరరావుల అధ్యరంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక టిడిపి అధ్వర్యంలో ఎర్రం నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ళ్ళ అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు



కృష్ణారావు, నాగేశ్వరరావు, దాసు, షౌకత్, ఎం.రఫీ, విశ్వనాధం, కుందేటి ప్రసాద్, దేవేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు. వెనిగండ్ల పౌండేషన్ అధ్వర్యంలో స్థానిక రాజేంద్రనగర్లోని వెనిగండ్ల రాము కార్యాలయంలో ఎర్రం నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుఅర్పించారు. ఈ సందర్బగా ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఎర్రంనాయుడు టిడిపికి చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యక్రర్తలు పాల్గొన్నారు.

## గుడివాడలో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయమం: ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : (ప్రజాపాలన ప్రతినిధి)బడుగు వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహా ఏర్పాటులో భాగస్వామ్యం కావడం సంతోషకరమని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గురువారం స్థానిక ముగ్గు బజారులో బీసీ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాల నిర్మాణానికి, బీసీ సంఘాల నేతలతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మహానుభావులు కృషిని ప్రజల గుండెల్లో నిలపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలే త్యాగాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘల నాయకులు, వైసీపీ నాయకుల పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ యువత అధ్యక్షుడిగా మెరుగుమాల కాళీ నియామకం




గుడివాడ :(ప్రజాపాలన ప్రతినిధి) మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అనుచరుగా గుర్తింపు పొందిన మెరుగుమాల కాళీకు వైసీపీ జిల్లా యువత అధ్యక్షుడు నిమితులు అవ్వడంపై స్థానిక వైసిపి నేతలు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, ఎమ్మెల్యే కొడాలి నానిలకు పతేక కృతజ్ఞాతలు తెలిపారు.

## క్రమం తప్పకుండా వ్యాయామం ఆరోగ్యకరం.- వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల, ఫిబ్రవరి 23, ప్రజాపాలన : క్రమం తప్పకుండా వ్యాయామం, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు. చీరాల మునిసిపల్ పరిధిలోని 29వ వార్డులో, ఆంధ్రరత్న వ్యాయామ సంఘ నూతన భవనాన్ని, వైఎస్సార్ సిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ, వ్యా యామం చేయడం వలన, అనారోగ్య సమస్యలు ఉండవ న్నారు.కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్,కంపా అరుణ్, మించాల సాంబశివరావు, (మాజీ కౌన్సిలర్)కాగితాల ప్రకాష్,ఆంధ్రరత్న వ్యాయామ సంఘ ప్రెసిడెంట్ బుడ్డ బత్తుని వెంకట మారుతి ప్రసాద్, జొన్నాదు ల శ్రీనివాసరావు, తుమ్మ శ్రీనివాసరావు,తుమ్మ ఉదయ్ ప్రసాద్(బుజ్జి), పడవల శ్రీనివాసరావు, వంగర శ్రీనివాస రావు, వల్లెపు శ్రీను, కుంచా ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 'ఈనాడు' దినపత్రిక పేపర్లను తగులపెట్టిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు



ప్రజాపాలన,విస్సన్నపేట ప్రతినిధి :విస్సన్నపేట మండలం అంబేద్కర్ సర్కిల్లో ఈనాడు ' దినపత్రికలో తప్పుడు కథనాలు ప్రచిరిస్తున్నారని , దీనికి నిరసనగా ఈనాడు దినపత్రిక పేపర్లను గురువారం తగులబెట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపి కార్యకర్తలు మాట్లాడుతూ వాస్తవాలు ప్రచురించి పత్రిక విలువలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి, జెడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, ఎం..పి పి పి.ఎం.వనజాక్షి, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు, పలువురు సర్పంచులు, ఎం.పి.టి.సిలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అంబేద్కర్ జిల్లా 312 గ్రామ సరిహద్దులలో 1,19,742 రాళ్లు భూ రీ సర్వేకి అవసరం

## వివరాలు అందించిన జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర



అమలాపురం ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి. :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెండో దశ లో కేటాయించిన 48 గ్రామాలలో భూముల రీ సర్వేకి సంబందించి గ్రౌండ్ ట్రుతింగ్ ప్రక్రియ మార్చి 15 నాటికి పూర్తి పూర్తిచే యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి సాయి ప్రసాద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్ లు అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్లు ,జాయింట్ కలెక్టర్లతో నిర్వహించి వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష రీ సర్వే లోని పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రీసర్వేకి సంబంధించి గ్రౌండ్ ట్రుతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్,13 నోటిఫికేషన్, 9(2) నోటిఫికేషన్ జారీ, రెవిన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ, డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్, వెక్టర్లైజేషన్, గ్రామ సర్వేయర్ విఆర్వో లాగిన్ లలో డేటా ఎంట్రీ, రోజువారీగా రోవర్స్ వినియోగం, సరిహద్దు పాయింట్లు గుర్తింపు, సరిహద్దు రాళ్లు ఏర్పా టు ఇత్యాది అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సర్వేటీంలను, సర్వే మరియు రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ రీ సర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ప్రక్రియలు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం జరిగేలా అధికారులు, సిబ్బంది నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానుల రికార్డుల తయారీ తప్పులు లేకుండా సిద్ధం చేయాలన్నారు. స్వామిత్ర పథకం ద్వారా జరుగుతున్న గ్రామ కంఠాల సర్వేని వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో మొదటి దశ రి సర్వేలో 66 గ్రామాలలో 43 గ్రామాలకు సంబంధించి భూ హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన గ్రామా లు పురోగతిలో ఉన్నాయన్నారు. రెండోదశకి సంబంధించి 49 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని వీటిలో 48 గ్రామాలలో సర్వే ప్రారంభమైందని తెలిపారు. ఒక గ్రామానికి సంబంధించి రికా ర్డులు అందుబాటులో లేనందున జాప్యం జరుగుతోందని ఆయన వెల్లడించారు. మొత్తం రెండు దశల లో 115 గ్రామాలు ఎంపిక చేయగా కోనసీమ జిల్లాలో ఉన్న మొత్తం 315 గ్రామాల్లో ఇంకా 200 గ్రామాలకు ఆర్థోరేక్టిఫై మ్యాపులు రావాల్సిందని ఆయన తెలిపారు. సర్వే పూర్తయిన గ్రామాలలో ఏ క్లాస్ బి క్లాస్ సరిహద్దురాళ్ల ఏర్పాటుకు సంబంధించి 1,19,742 అవసరం ఉండగా 69,180 సరిహద్దు రాళ్లు సరఫరా చేయడం జరిగిందన్నారు. రోజువారీగా 7,865 సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. సరిహద్దురాళ్లు అంతర్గత రవాణా ఏర్పాట్లు స్థానికం గా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం రోజువారీగా రోవర్స్ ద్వారా పాయింట్లు గుర్తించాలని సూచిం చారు. సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు సంబంధించి మార్కింగ్, ఫిట్టింగ్ ప్రక్రియలలో రైతుల భాగస్వామ్యం పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ముటేషన్లు, క్లాసిఫికేషన్లు చేపట్టాల ని సూచించారు. ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్ సహాయ సంచాలకులు సర్వే బృందాలు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు గోపాలకృష్ణ లంక భూములు సర్వేయర్ ప్రసాదు, సెక్షన్ సూపరింటెండెంట్, రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జియోన్ అంధుల పాఠశాల తరలింపు విషయంలో పునరాలోచన చేయాలి: కాంగ్రెస్ సిటీ ఇన్చార్జి బోడ వెంకట్



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి:జియోన్ అంధుల పాఠశాల ను దూరంగా తరలించే విషయంలో ఎంపీ మార్గాని భరత్ రామ్ పునరాలోచన చేయాలని కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ ఇన్చార్జి బోడ వెంకట్ కోరారు.జియోన్ పాఠశాల తరలింపును వ్యతిరేకిస్తూ అంధ విద్యార్థులు చేపట్టిన నిరసన శిబిరాన్ని బోడ వెంకట్ గురువారం సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యామ్నాయం చూపకుండా అంధ విద్యార్థులను రోడ్డునపడేయవద్దని కోరారు.నగరానికి దూరంగా అంధ పాఠశాలను తరలించడం వల్ల అంధ విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం.వారి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు.అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు నగరం నడిబొడ్డున కోట్ల రూపాయల విలువైన స్థలాలు కేటాయిస్తున్న ప్రభుత్వం అంధ విద్యార్థుల భవిష్యత్తు కోసం నగరానికి దగ్గరలో స్థలం కేటాయించాలని బోడ వెంకట్ డిమాండ్ చేశారు.ప్రత్యామ్నాయ స్థలం చూపించకుండా హడావిడిగా జియోన్ అంధుల పాఠశాలను తరలిస్తే ఇతర పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగారావు చింతాడ వెంకటేశ్వరరావు,శిఖా బాలాజీ శర్మ,బత్తిన చంద్రరావు, ,యజ్జరౌతు విజయలక్ష్మి, లీలావతి,గట్టి నవ తారకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సారవ గ్రామంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి



నరసాపురం, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం నరసాపురం మండలం సారవ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ గత మూడున్నర ఏళు
గా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దుర్మార్గమైన పరిపాలన కొనసాగిస్తుందని, రాష్ట్రంలో అభివృద్ధి కరువైందని, నిత్యావసర ధరలు పెరిగి అధిక పన్నులు, కరెంట్ బిల్లులతో వైసీపీ ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలన పోవాలంటే రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరిచి ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు, సీనియర్ నాయకులు గుబ్బల హరిచంద్ర, శంకరపువెంకటేశులు, కడలి పెద్దిరాజు, గుబ్బల రాంబాబు, కైలా పెంటయ్య, కానూరు సుబ్బారావు, దండుబోయిన నాగరాజు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మి ఇస్రాయేలును ఘనంగా సత్కరించిన చేట్ల రామారావు



అల్లవరం ఫిబ్రవరి23 ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మ ఇజ్రాయులను,రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చేట్ల రామారావు గురువారం ఆయనను ఘనంగా సత్కరించారు.స్థానిక ఎమ్మెల్సీ కోటాలో అధికార వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర పరిధిలో 18 మంది పేర్లను ప్రకటించడం తెలిసిన విషయమే. అయితే అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదిగ సామాజిక వర్గమైన ఆ పార్టీ నాయకులు బొమ్మ ఇజ్రాయేలు పేరును ప్రకటించారు. అమలాపురంలో షెడ్యూల్ కులాలకు చెందిన మాల మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నారు. అయితే మాదిగ సామాజిక వర్గం కంటే మాల సామాజిక వర్గ జనాభాశాతం ఎక్కువ ఉండటం వలన,ఆయా రాజకీయ పార్టీలు చట్ట సభలోకి వెళ్లే అవకాశం వారికి ఇవ్వలేకపోయాయి. అయితే గత కొద్ది రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొట్ట మొదటి సారిగా ఎమ్మెల్సీ అభ్యర్థిని మాదిగలకు ప్రకటించడం. మాదిగలు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేట్ల రామారావు గురువారం అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం ఆయన స్వగ్రామమైన గోడి గ్రామంలో ఆయన కలిసి, ఆయనను కలిసిన ఆనందంలో ఆయనకు సీట్లు తినిపించారు. తదుపరి దుస్సాలుగా పూలమాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండలం కే జగన్నాధపురం ఉపసర్పంచ్ ఆకుమర్తి దుర్గారావు, లూటుకుర్తి చిన్న, జగదీష్ ,రాజు, ప్రవీణ్ ,జోషి ,నంద ,బద్రి, ధనరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి భారీగా చేరికలు

## వైసీపీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి వైసీపీ పాలన అనుసరిస్తున్న ప్రచారంజక కార్యక్రమాలకు ఆ కర్షితులై వివిధ పార్టీల నుంచి వైసీపీలోకి ప్రజలు ప్ర వాహంలా చేరుతున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉ దయభాను అన్నారు మండల పరిధిలోనిఅను మం చిపల్లి గ్రామంలో సచివాలయ కన్వీనర్ల,గృహ సారు దుల శిక్షణ సమావేశంలో భాగంగా అనుమంచిపల్లి గ్రామానికి చెందిన కంపసాటి వెంకన్న వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమ క్షంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీని వీడి అధికార వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.వారికి పార్టీ కండువా కప్పి సాదరంగాపార్టీలోకి ఆహ్వానించారుఈ సందర్భంగా ఉదయభాను గారు మాట్లాడుతూ దేశం లో ఎక్కడ ఎన్నడు లేని విధంగా సంక్షేమ పథకాల వి ప్లవంతో దేశం యావత్తు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కిప్రజలుజేజేలుపలుకుతున్నారని అన్నారు.ఆయన పాలనను చూసిన రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చ ర్యం వ్యక్తం చేస్తున్నారని ఇది మన రాష్ట్రానికే గర్వకా రణమని అన్నారు.ఈ కార్యక్రమంలో అనుమంచిపల్లి గ్రామ సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివేణి నాయుడు,గ్రా మ ఆర్.బి.కే చైర్మన్ పోలినేడి రవి,మాజీ సర్పంచ్ బే డదాం సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

# సర్వరోగ నివారిణి ఆక్యుపంక్చర్ వైద్యం



నరసాపురం, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : సర్వ రోగాలను ఆక్యుపంక్చర్ వైద్యంతో నయం చేయవచ్చునని ఆక్యుపంక్చరిస్ట్, కొవ్వలి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కొండా శ్రీధర్ అన్నారు. గురువారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుపంక్చర్ మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతీయ ఆక్యుపంక్చర్ రెండు విభాగాలుగా ఉంటుందని వ్యాధి లక్షణాలను బట్టి వ్యాధిని కనుగొనే నిర్ధారణ పద్ధతులు, వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు చేపట్టే చికిత్సా విధానమని అదేవిధంగా రోగ నిర్ధారణను పరిశోధన, పరిశీలన, నాడి బట్టి చేస్తారని అన్నారు. రోగ నిర్ధారణ పద్ధతుల ద్వారా వ్యాధికి మూల కారణమేమిటో తెలిశాక సంబంధిత ఆక్యు పాయింటులను ప్రేరేపించడమే భారతీయ ఆక్యుపంక్చర్ విధానమన్నారు. దీనిని రెండు పద్ధతుల ద్వారా చేస్తారని సూది ద్వారా, స్పర్శ ద్వారా ప్రేరేపించి వైద్యం అందిస్తారని తెలిపారు. ఎటువంటి ఇంజెక్షన్లు, మందులు, ఆపరేషన్లు, యం.ఆర్.ఐ, ఎక్స్ రే తదితర పరీక్షలు ఆక్యుపంక్చర్ వైద్యంలో అవసరం ఉండదని తెలిపారు. ముత్యాలపల్లి లో వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన గ్రామ ప్రజలకు, మల్లిఖార్జున సంప్లయిర్స్ నిర్వాహకులకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. వైద్య సేవలు అందించిన వారిలో వైద్యులు అన్నపూర్ణ, అలేఖ్య, అనిత, హారిణి, మమత, నిర్మల, రామారావు, భవాని కుమార్, సుబ్రహ్మణ్యం, హారిక, జ్యోతిర్మయి, లక్ష్మి, కార్తీక, శ్రీనివాస్, పవన్, కోమల, శాలిని తదితరులు ఉన్నారు.

# కార్మికులకు విస్తృత సేవలు అందించాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) :కార్మికులకు విస్తృత సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని పార్టీ పరంగా నూతనంగా నియమితులైన ట్రేడ్ యూనియన్ కమిటీ జిల్లా అధ్యక్షులు మార్రోజు గణేష్ ను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. ట్రేడ్ యూనియన్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గణేష్ గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీపరంగా అనుబంధ కమిటీలను నియమించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన జరుగుతుందని, గత మూడున్నర సంవత్సరాలుగా చూస్తే ఎన్నికలలో ఇచ్చిన హామీలను 98 శాతంకు పైగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కిందని అన్నారు. ప్రతి కార్మికుడిని ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కార్మికుల జీవితాలకు భద్రత కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో కూడా వారికి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా రూట్ మ్యాప్ తయారు చేస్తున్నారని తెలిపారు. పార్టీపరంగా పదవులు దక్కించుకున్న వారు కచ్చితంగా చిత్తశుద్ధితో పనిచేసి ముఖ్యమంత్రికి, నియోజకవర్గంలో తనకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, యాదవసంఘ జిల్లా అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ, జేసిఏ రెండవ పట్టణ అధ్యక్షులు గాదిరాజు సుబ్రమణ్యం రాజు, సోమేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చెల్లబోయిన సూర్య ప్రకాష్, రాష్ట్ర తూర్పుకాపు సంఘ నాయకులు ముల్లి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి



పల్నాడు జిల్లా నరసరావుపేట ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి. రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నరసరావుపేటలో చోటుచేసుకుంది. మృతుడు ఊరు పేరు తెలియని సుమారు 35 సంవత్సరాలు వయసుగల మగ మనిషి అయి ఉండి నరసరావుపేట బాబా గేటు 43/3 దగ్గర మృతదేహాన్ని గుర్తించినారు. నరసరావుపేట రైల్వే పోలీస్ వారు దర్యాప్తు నిమిత్తం ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ మార్చీలో భద్రపరిచినారు. పై మృతుడి ఆనవాలు తెలిసిన యెడల RPSI/NRT Rly P.S, cell 9948525386 తెలియపరచగలరు. మృతుడు గోధుమ రంగు నిండు చేతులు చొక్కా మరియు బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు వేసుకొని వున్నాడ ని రైల్వే పోలీస్ తెలిపారు.

# వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



అమరావతి ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి:ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ జె.నివాస్ ని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రా వుమర్యాదపూర్వకంగా కలిశారునందిగామకు మం జూరైన 100 పడకల ఆసుపత్రి సంబంధిత విషయా లను ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ బాబుతో మరియు జె.ని వాస్ తో ఎమ్మెల్యే చర్చించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 23 : ఆనందపురం పెందుర్తి రోడ్లో దుక్కవానిపాలెం టోల్గేట్ సమీపం లో విఆర్ఎల్ ట్రాన్స్పోర్ట్ ఎదురుగా హైవే రోడ్పై గుర్తుతెలి యని వ్యక్తి మృతి చెందారు. సుమారు 40-45 సంవత్సరాల గల వ్యక్తి నీలం రంగు షర్టు ధరించి హైవే రోడ్డు పక్కనే ఉన్న సిమెంట్ రోడ్డు మధ్యన మృతి చెంది ఉండడం స్థానికులు గమనించి పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలం చేరు కొని మృత దేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి మృతుడి వివరాల కొరకు ఆరా తీస్తున్నారు.

## బీసీల ఆత్మగౌరవం పెంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

**హితకారిణి సమాజం డైరెక్టర్ గుడాల ఆదిలక్ష్మి**



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి : ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా మరోసారి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి హితకారిణి సమాజం డైరెక్టర్ గుడాల ఆదిలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇతర పార్టీ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల వారి ఓట్ల కోసం కపట ప్రేమ నటించి ఒకరిద్దరికి పదవులు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటే, వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం అవకాశమున్న ప్రతిచోట పదవులు ఇచ్చి బీసీల ఆత్మగౌరవాన్ని పెంచారని ఆనందం వ్యక్తం చేశారు. మొత్తం 18 మంది అభ్యర్థులను ఖరారు చేయగా అందులో 14 మంది ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారే ఉన్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కీలక రాజకీయ పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కేటాయించి కుల పరిపాలన చేశారని కానీ వైసీపీ ప్రభుత్వం లో మాత్రం అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేసి ముఖ్యమంత్రి ప్రజా పరిపాలన చేస్తున్నారని అన్నారు. మొట్టమొదటిసారి రాజమండ్రి పార్లమెంటు స్థానానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన మార్గాని భరత్ రామ్ కి అవకాశం ఇవ్వడం ద్వారా బీసీలలో ఉన్న నాయకత్వాన్ని నిరూపించుకునే అవకాశం దక్కిందని అన్నారు. దాని ఫలితంగానే ఈరోజు రాజమహేంద్రవరం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుందని అన్నారు. కచ్చితంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి జగన్ ప్రభంజనం చూస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించాలి



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించి పిల్లలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడానికి దేవీ సెంటర్ కు ట్రాఫిక్ లేకుండా పిల్లలు కాకినాడ రోడ్లు లోని దేవీ సెంటర్ కు స్కూల్ కు వెళ్ళి వచ్చేలా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారి ఆదేశానుసారం జగ్గంపేట జడ్పీటీసీ, వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ గారు మార్గాన్ని మరల ఏర్పాటు చేసేలా మండల విద్యాశాఖాధికారి తోను, ప్రధానోపాధ్యాయులతోను, రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ గారితోను ఎంపీటీసీ ఆకుల శ్రీధర్ గారు, నిలపల్లి అప్పారావుగారు, కలసి పరిశీలించడం జరిగింది.

## 28 న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 23.: ఈనెల 28వ తేదీన గోకవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగునున్నట్లు ఇంచార్జ్.ఎంపీడీవో ఎస్ ఎస్ శ్రీనివాస్ దొర తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 28న ఉదయం10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండలంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు మరియు మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల గురించి చర్చించడంజరుగుతుందన్నారు. కావున మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులు,ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు .తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు

# స్వల్ప ఉద్రిక్తతతో పెరిగిన లోకేష్ మైలేజీ..

## అప్రమత్తమైన టీడీపీ శ్రేణులు

## లోకేష్ సేనలో సుధీర్ రెడ్డికి సముచిత స్థానం..!

శ్రీకాళహస్తి- ప్రజాపాలన ప్రతినిధి: రాయల సీమ బిడ్డలకు జన్మతహా రోషం,పౌరుషం సహజం.అలాంటి రాయల సీమ బిడ్డ అయిన తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో బుధవారం ఏర్పేడు మండలంలోని మఠ్రిమంద సర్పంచ్ గౌరి తనయుడు సుధీర్,అతని అనుచరులు లోకేష్ పై దాడికి యత్నించి తడబడ్డారు.పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఉద్రిక్తత వాతావరణంలో శాంతియుత వాతావరణం కల్పించడం ప్రసంశలందుకుంది. లేకుంటే మఠ్రిమంద వద్ద అటు వైసీపీ నాయకులు,ఇటు పాదయాత్రలో వున్న టీడీపీ శ్రేణుల మధ్య రక్త పాతం జరిగేది.ఏదేమైనా వైసీపీ శ్రేణుల దుశ్చర్యతో టీడీపీ నాయకులు అప్రమత్తం అయ్యారనే చెప్పాలి.అంతే కాకుండా లోకేష్ లో దాగిన రాయలసీమ పౌరుషం ఒక్క సారిగా కట్టలు తెగి ఉద్వేగంగా ప్రసంగించి టీడీపీ శ్రేణుల్లో కొంత ఉత్సాహం నింపారని, లోకేష్ కు ఈ వివాదం వల్ల లోకేష్ కు రాష్ట్ర వ్యాప్తంగా మైలేజీ పెంచిందని చెప్పక తప్పదు.అలాగే నియోజకవర్గ పరిధిలో కూడా అటు లోకేష్ కు ఇటు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ప్రజల నుంచి మద్దతు పెరగడంతో పాటు సానుభూతి కూడా పెరిగిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. శాంతియుత వాతావరణంలో జరుగుతున్న లోకేష్ యువగళం పాద యాత్రలో వైసీపీ నాయకులు చేసిన దాడి వల్ల రాష్ట్రంలోవున్న ప్రతి టీడీపీ నాయకుల్లో మరింత కసిని పెంచిందని,వచ్చే ఎన్నికల్లో ఈ వేడి మరింత పెరిగే అవకాశాలున్నాయని పరిశీలకుల అభిప్రాయం.అలాగే ఏ క్షణం అయినా వైసీపీ నాయకులు లోకేష్ పాద యాత్రలో ఉద్రిక్త వాతావరణం నెలకొంటుందని భావించి లోకేష్ పాద యాత్రలో భద్రత పటిష్టం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తం మీద శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువ గళం పాద యాత్రకు ప్రజల నుంచి అడుగడుగునా నీరాజనాలు లభించడం,వైసీపీ నాయకుల కుయుక్తి వల్ల ప్రజా మద్దతు లభించడం,లోకేష్ బాబు కూడా రూట్ మ్యాప్ కు భిన్నంగా అక్కడక్కడా పరుగులు తీస్తూ రైతులు,రైతు కూలీలతో మమేకం అవటం,ఇసుక రీచ్ వద్ద,మద్యం దుకాణం వద్ద,మహిళలు,నిరుద్యోగ సమస్య గురించి వివరిస్తూ సెల్ఫీలు దిగడం ,ముఖ్యంగా లోకేష్ పాద యాత్రలో నడక తీరు ప్రజల్లో చర్చలకు దారి తీస్తుంది.ఇప్పటి వరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి,సీఎం జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర కంటే లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రలో లోకేష్ చేస్తూ వున్న నడక భిన్నంగా వుందని,టీడీపీ శ్రేణులు కూడా లోకేష్ నడకను అందుకోలేక పోతున్నారని స్థానికులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.మఠ్రిమంద వద్ద వైసీపీ నాయకులు అలజడి చేయకుంటే లోకేష్ బాబుకు అంత మైలేజీ వచ్చేది కాదేమో అని పరిశీలకులు అంటున్నారు.లోకేష్ పాద యాత్ర నియోజకవర్గ పరిధిలోని టీడీపీ శ్రేణులకు కొంత బూస్టు హార్లిక్స్ ఇచ్చినట్టైంది. రాయల సీమ పౌరుశాన్ని లోకేష్ మీసం మేలేసి వ్యక్తం చెయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## సామాజిక న్యాయం నినాదం కాదు.. జగన్ విధానం

### రాజ్యాధికారంలో బడుగులకు ప్రాధాన్యం

### జగన్ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం

### ఈనెల 26వ తేదీన ఏఎంసీ కమిటీ ప్రమాణ స్వీకారం

### పాత్రికేయుల సమావేశంలో సత్తెనపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు




సత్తెనపల్లి: ప్రజాపాలన సామాజిక న్యాయం నినాదం కాదని యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆచరిస్తున్న విధానమని వైయస్సార్సీపి నాయకులు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన శాసన మండలి సభ్యుల 18 మంది జాబితాలో 11 మంది బీసీలు, ఇద్దరు ఎస్సీలు , ఒకరు ఎస్టి ఓసి, ఓసి సామాజిక చెందిన నలుగురికి పదవులు కేటాయించారని వివరించారు. వీటిలో అగ్రభాగం బడుగు, బలహీన వర్గాల వారికే కేటాయించటం దేశ చరిత్రలోనే ఇది ఒక సువర్ణ అధ్యాయమన్నారు. 75 ఏళ్ల స్వాతంత్రంలో రాజ్యాధికారానికి దూరంగా ఉన్న వర్గాలకు అధికారానికి చేరువ చేసిన ఘనత వైఎస్ఆర్సిపి పార్టీదేరన్నారు.జగన్ స్ఫూర్తితో నియోజకవర్గంలోనూ రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారని గుర్తు చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి గతంలో ఎన్నడూ లేని విధంగా దళిత సామాజిక వర్గానికి కేటాయించి నియామక పదవుల్లో వారిని ప్రోత్సహిస్తుండటం అభినందనీయమని వక్తలు కొనియాడారు. ఈనెల 26వ తేదీన సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరగనుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎంపికైన పట్టణ కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ ను నాయకులు అభినందించారు. శాలువాతో సత్కరించి, పూలమాలవేసి సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపి నియామకానికి సహకరించిన మంత్రి అంబటి కి అచ్యుత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, మండల కన్వీనర్లు రాయపాటి పురుషోత్తమరావు, భవనం రాఘవరెడ్డి, ఏపూరి శీను , రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి , జెడ్పిటిసి సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి,, మర్రి సుబ్బారెడ్డి, పెండెం బాబురావు , దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, సిరిగిరి గోపాలరావు , నక్క శ్రీను, సహారా మౌలాలి, కౌన్సిలర్ అవ్వారు శీను, జూపల్లి పాల్ , చిల్కా జైపాల్, వల్లెం నరసింహారావు, యనమాల సింగయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## (ఎమ్ అర్ పి ఎస్) రాష్ట్ర ఉపఅధ్యక్షులు.కాకడా నూకరాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మహాసంగ్రామ పాదయాత్ర



కాకినాడ జిల్లా.జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 22న మహాసంగ్రామ పాదయాత్ర రెండో విడతగా తూర్పుగోదావరి జిల్లాలో కోరుకొండ నుండి రాజమహేంద్రవరం వరకు ప్రారంభించారు ఈ మహాసంగ్రామ పాదయాత్ర ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ప్రారంభించాలి కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రారంభంనకు రాలేక జాతీయ అధ్యక్షులు అయినటువంటి మున్నంగి నాగరాజు దూలపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర ప్రారంభించడం జరుగిందని ఈపాదయాత్రలో ఎంఆర్పిఎస్ అనుసంబంధ కమిటీలు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు భాగంగా ఏబిసిడి వర్గీకరణ జరిగే వరకు అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉంటామని ఎంతటి ఉద్యమానైనా మేము చేసి రిజర్వేషన్ సాధిస్తామని ప్రభుత్వాలు మేము చేస్తున్న పోరాటం గమనించి ఇప్పటికైనా మా యొక్క ఉద్యమాలను పరిగణలో తీసుకొని ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అను సంబంధ కమిటీలు ప్రభుత్వాన్ని కోరుతూ రెండో విడతగా ఉద్యమ పోరాటాన్ని పాదయాత్రగా కోరుకొండ నుండి రాజమండ్రి వరకు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ ఉమ్మడి జిల్లాల ఎంఎస్పి ఇంచార్జ్ రాజమండ్రి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గేద్దం వినోద్.డాక్టర్ మున్నంగి నాగరాజు (మాదిగ) ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ అధ్యక్షులు, కాకాడ నూకరాజు (మాదిగ), ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి జిల్లాల కన్వీనర్, ఎంఎస్పి జిల్లా ప్రసార కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మరియు జగ్గంపేట నియోజకవర్గం, ఇంచార్జ్, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సంజీవరావు మాదిగ, కొడమంచిలి వెంకట్రావు ఎంఎస్పి జిల్లా సెక్రెటరీ బంటుపల్లి ఏసు ఎమ్మార్పీఎస్ జగ్గంపేట మండల కన్వీనర్, మల్లవరపు సింహాద్రి మాదిగ, ఎం ఎస్ పి కో కన్వీనర్ సత్తిబాబు, ఎం ఆర్ పి ఎస్ కొత్తపల్లి గాంధీ, జిల్లా ఎంఎస్పి కన్వీనర్ వల్లూరి సత్తిబాబు, కో కన్వీనర్ మండేటి దేవిడ్ రాజ్, పెద్దపూడి ఏసుబాబు ఎమ్మార్పీఎస్ తొండంగి మండల కన్వీనర్, ఆకుమర్తి సత్తిబాబు. ఆకుమర్తి సత్యనారాయణ. రాజమండ్రి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు గేద్దం అనిల్ మాదిగ గోకవరం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెరవలి పండు మాదిగ మరియు పులుగుర్తి అనిల్ మాదిగ కొమ్మర నాగేశ్వరరావు దూలపల్లి పండు చీకట్ల బన్ను ఆరుగోళ్ళు శ్రీకాంత్, బొట్ట బాపిరాజు, మోర్త సుందర బాబు, తదితర ఎంఎస్పిఎస్ నాయకులు కార్యకర్తలు యొక్క ఉద్యమాల్లో పాల్గున్నారు.

## విద్యను సామాజిక బాధ్యతగా భావించాలి..

**విద్యారంగ అభివృద్ధికి. ప్రత్యేక కృషికి.. ఎమ్మెల్యే చంటిబాబు**



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 23: విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు గోకవరం సంజీవయ్య నగర్ లో కె.వి.ఎస్ డిగ్రీ కళాశాల.17 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చంటిబాబు. ముందుగా కోళ్ల వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కళాశాలలో ప్రధమ బహుమతులు సాధించిన విజేతలకు మెమొంటోలు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రైవేటు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మబడి, విద్యా దీవెన, వసతి దీవెన, వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తూ అక్షరాస్యత పెంపొందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహాల ద్వారా విద్యనభ్యసించి మహిళా సాధికారత స్వయం నిర్ణయాధికారాలు పొందుతున్నారని నేడు ప్రైవేటు విద్యాసంస్థలుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాల ద్వారా ప్రభుత్వ కళాశాలలకు దీటుగా మనుగడ సాగిస్తున్నాయని అనంతరం కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రెడ్డిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.ఎస్ ప్రసాద్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు.మండల సచివాలయం కన్వీనర్ దాసరి. రమేష్. మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు. వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాదు. వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు. వైకాపా మండల కన్వీనర్ పాటీ రాంబాబు. చింతల అనిల్, కర్రి సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పార్టీ నుండి బొల్లినేని పోటీ చేస్తారా ?..

శ్రీకాలహస్తి ప్రజాపాలన ప్రతినిధి:శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఇప్పుడు బొల్లినేని జగన్నాధం నాయుడు పేరు హాట్ టాపిక్ గా మారిపోయింది. ఎందుకంటే ఏదో ఒక కార్యక్రమం పేరుతో నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ ప్రజలతో మమేకమై పోతున్నారు. ఏడాదిగా ప్రతిరోజు సుమారు 500 నుండి 1000 మందికిఅన్నదాన కార్యక్రమం చేస్తూ వస్తున్నారు. గ్రామాల్లో తిరుగుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని బహిర్గంగా చెబుతున్నారు. బడుగు బలహీన వర్గాల్లో తనకు ఆదరణ ఉందని అనుగారిన వర్గాలతోనే ప్రయాణం అని జగన్నాథం నాయుడు అంటున్నాడు. జగన్నాథం నాయుడు గతంలో తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగిన తర్వాత వైకాపా లో చేరాడు. అక్కడ ఈమడలేక బయటకు వచ్చేసాడు. సర్పంచ్ గా ఐదు సంవత్సరాలపాటు గ్రామానికి విశిష్ట సేవలు అందించి గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్న ఆయన నియోజవర్గ స్థాయిలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల మండల పొందాలని ఆశలు పెంచుకొని అన్నదాన కార్యక్రమాల. గుడులకు ఆర్థిక సహాయం. ఎవరైనా పేదవారి చనిపోతే వారు అంత్యక్రియలకు పదివేల రూపాయలు అందించడంపేరుతో ముందుకు వెళ్తున్నారు. అయితే గత కొద్దిరోజులుగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో పోటీ చేస్తారని వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ విషయం జగన్నాధం నాయుడుతో మాట్లాడిన కొందరు ఆ అవకాశము వస్తే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తానని చెప్తున్నట్లు తెలుపుతున్నారు. ప్రస్తుతమైతే స్వతంత్ర అభ్యర్థిగానే పోటీలో ఉండే అవకాశం ఉందని అంటున్నారు. ఇంతకీ బల్లినేని జగన్నాథం నాయుడు ప్రస్తుత రాజకీయాలలో తట్టుకుని నిలబడగలడా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# బాబాయ్ వర్సెస్ అబ్బాయ్ ఆట మొదలయ్యేది అప్పుడే!

## న్యూయార్క్ గుడిలో మాల తీసిన చరణ్..!



మెగా పవర్ స్టార్ రాం చరణ్ తను ఎంత బిజీగా ఉన్నా సరే ఆధ్యాత్మిక విషయాల్లో ఎప్పుడూ ముందుంటారు. టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఎక్కువసార్లు అయ్యప్ప మాలలో కనిపించిన హీరో ఎవరంటే అది చరణ్ మాత్రమే అని చెప్పొచ్చు. రీసెంట్ గా మాల ధరించినట్టు కనిపించిన చరణ్ ఆస్కార్ అవార్డుల కార్యక్రమానికి యూఎస్ వెళ్లాడు. వెళ్లేప్పుడు.. యూఎస్ లో కూడా మాల తో కనిపించాడు చరణ్. అయితే సడెన్ గా నిన్న ఈవెనింగ్ మళ్లీ సివిల్ డ్రెస్ లో సూటు బూటు వేసుకొని కనిపించాడు. ఇక్కడ నుంచి మాలతో వెళ్లి అక్కడ ఎలా చరణ్ అలా మారిపోయారని అందరు అనుకున్నారు. చరణ్ న్యూయార్క్ గుడిలో తన మాల తీసినట్టు సమాచారం. 21 రోజులు పూర్తి కావడంతో అక్కడ గుడిలో మాల తీసి ప్రత్యేక పూజలు నిర్వహించారట చరణ్. అయితే ఆ విజువల్స్ మాత్రం బయటకు రాలేదు. మొత్తానికి తను ఎంత పెద్ద స్టార్ అయినా కూడా చరణ్ తన భక్తి భావనని కొనసాగిస్తున్నారు. చరణ్ రెగ్యులర్ గా అయ్యప్ప మాలలో కనిపిస్తూ ఉంటారు. అయితే టైం ని బట్టి 21 40 రోజులు అలా మాల ఉంచుకుంటారు. ఆస్కార్ అవార్డుల వేడుకలకు ఇండియా నుంచి మాలతో వెళ్లినా న్యూయార్క్ టెంపుల్ లో మాల తీసి సివిల్ డ్రెస్ లో దర్శనమిచ్చాడు చరణ్. ఆర్.ఆర్.ఆర్ సినిమాలో సీతారామరాజు పాత్రలో నటించిన చరణ్ ఆ పాత్రకి పూర్తిస్థాయిలో న్యాయం చేశాడు. ఎన్.టి.ఆర్ కు ఏమాత్రం తీసిపోని విధంగా తన నటనతో సత్తా చాటాడు చరణ్. ఓ పక్క కొమరం భీమ్ గా తారక్ రామరాజుగా చరణ్ వారి నట విశ్వరూపం చూపించారు. అందుకే ఆర్.ఆర్.ఆర్ ఇంటర్నేషనల్ లెవల్ లో ప్రేక్షకులను మెప్పించింది. ఆర్.ఆర్.ఆర్ ఇప్పటికే ఎన్నో అవార్డులను సాధించింది. ఇక అకాడమీ అవార్డ్ కూడా వస్తే సినిమా తెలుగు సినిమా చరిత్రలో మిగిలిపోతుంది. ఆస్కార్ నామినేషన్స్ లో ఆర్.ఆర్.ఆర్ నుంచి నాటు నాటు సాంగ్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో నామినేట్ అయింది. అయితే ఈ ఈవెంట్ కు అటెండ్ అయ్యేందుకు చరణ్ మాత్రమే యూఎస్ వెళ్లారు.

దగ్గుబాటి హీరోలు విక్టరీ వెంకటేష్ రానా తొలిసారి కలిసి నటించిన వెబ్ సిరీస్ 'రానా నాయుడు'. యాక్షన్ క్రైమ్ డ్రామాగా రూపొందించిన ఈ సిరీస్ ని కరణ్ అన్షుమన్ రీ క్రియేట్ చేశాడు. అమెరికన్ టీవీ సిరీస్ 'రే డొనోవన్' ఆధారంగా ఈ సిరీస్ ని రీమేక్ చేశారు. హిందీలో ప్రధానంగా నిర్మించిన ఈ సిరీస్ ని తెలుగులోనూ రిలీజ్ చేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. రానా వెంకటేష్ తొలిసారి తండ్రీ కొడుకులుగా నటించారు. రానా వెంకటేష్ లకు ఇదే తొలి వెబ్ సిరీస్. దీంతో వీరిద్దరు ఫస్ట్ టైమ్ డిజిటల్ వరల్డ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. బాబాయ్ అబ్బాయ్ పోటా పోటీగా నటించిన ఈ వెబ్ డ్రామాలో ఇద్దరి మధ్య సాగే వైరం ప్రధాన హైలైట్ గా నిలవబోతోంది. అంతే కాకుండా చాలా రూడ్ క్యారెక్టర్ లో రానా పాత్రని డిజైన్ చేసిన తీరు కూడా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకోనుంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రత్యేక ఈవెంట్ లో ఈ సిరీస్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఇప్పటికే ప్రచార చిత్రాలతో హల్ చల్ మొదలు పెట్టిన బాబాయ్ అబ్బాయ్ ఈ సిరీస్ తో ఓటీటీ వరల్డ్



లో గట్టి ఇంపాక్ట్ ని కలిగించడం ఖాయం అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. తండ్రి కోడుకులుగా వెంకటేష్ రానా నటించారు. అయితే ఇద్దరి మధ్య వైరం ఎందుకు మొందలైంది.. నారా నాయుడుకు నాగా నాయుడు కున్న పగ వెనకున్న అలసు కథేంటి? అన్నదే ఇందులో ఆసక్తికరం. అయితే విక్టరీ వెంకటేష్ కున్న ఫ్యామిలీ హీరో ఇమేజ్ ని మాత్రం ఈ సిరీస్ డ్యామేజ్ చేసేలా వుందని అభిమానులు వాపోతున్నారు. రానాని వుద్దేశించి వెంకటేష్ పలికిన సంభాషణలు ఇద్దరి నేపథ్యంలో వచ్చే క్రూషియల్ సీన్స్ వెంకీ కాలర్ ని రానా పట్టుకుని పాయింట్ బ్లాంక్ లో గన్ పెట్టి బెదిరిస్తున్న సన్నివేశాలు ఫ్యామిలీ ప్రేక్షకుల్ని వెంకీకి దూరం చేసేలా వున్నాయనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. మార్చి 10 నుంచి హిందీ తెలుగు భాషల్లో నెట్ ఫ్లిక్స్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ స్టార్ట్ కాబోతోంది. ఈ సందర్భంగా ట్రైలర్ ని షేర్ చేస్తూ రానా వెంకటేష్ ఆసక్తికరమైన పోస్ట్ ని షేర్ చేశారు. తండ్రీ కొడుకులు బద్ద శత్రువులుగా మారితే ఏం జరుగుతుంది? .. మార్చి 10న నెట్ ఫ్లిక్స్ లో చూడిండి' అంటూ పోస్ట్ పెట్టారు. 'రానా బాప్ నుంచి ఆప్ ని తీసేస్తాడు... మార్చి 10న నేనూ నాగా ముఖాముఖిని మార్చి 10న నెట్ ఫ్లిక్స్ లో చూడండి' అంటూ రానా షేర్ చేశాడు. ఇదే సందర్భంగా వెంకటేష్ జైలు నుంచి విడుదలైన వీడియోని షేర్ చేశాడు. ప్రస్తుతం ఇది నెట్టింట ట్రెండవుతోంది.

# 'పఠాన్' రికార్డ్ బద్దలు కొట్టేది ఆ ఇద్దరేనా?

షారుక్ ఖాన్ దాదాపు నాలుగేళ్ల విరామం తరువాత నటించిన మూవీ పఠాన్. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్ పై ఆదిత్య చోప్రా అత్యంత భారీ స్థాయిలో ఈ స్పై యాక్షన్ డ్రామాని నిర్మించారు. యష్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్ లో భాగంగా తెరకెక్కిన పఠాన్ కు ముందు నుంచీ ఎదురు దెబ్బలే తగిలాయి. టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో నుంచి ఈ మైఊవీపై బాయ్ కాట్ గ్యాంగ్ సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. ఆ తరువాత దీపికా పదుకునే షారుక్ లపై చిత్రీకరించిన బేషరమ్ రంగ్ సాంగ్ లో దీపిక కాషాయం రంగు బికినీ ధరించి కనిపించడం టూ మచ్ ఎక్స్ పోజింగ్ చేయడంతో మరో వివాదం చుట్టుముట్టింది. పఠాన్‌ని భారత్ లో నిషేధించాలని ఓ వర్గం డిమాండ్ చేయగా







సాధువులు చాలా వరకు పఠాన్ మూవీతో పాటు షారుక్ ఖాన్ పై మండిపడ్డారు. సినిమాని బాయ్ కాట్ చేయాలంటూ నెట్టింట వైరల్ గా ప్రచారం చేశారు. అయితే అవన్నింటినీ తట్టుకుని కంటెంట్ బలంగా వుండటంతో వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద పఠాన్ వండర్స్ క్రియేట్ చేసింది. దేశ వ్యాప్తంగా ఊహించని విధంగా రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టించింది. ఏకంగా హిందీ వెర్షన్ లో 500 కోట్లు రాబట్టిన పఠాన్ మిగతా భాషల్లో కలిపి ప్రపంచ వ్యాప్తంగా 1000 కోట్ల మార్కుని దాటింది. ఈ నేపథ్యంలో పఠాన్ రికార్డుని కొట్టేది ఎవరు అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ రేసులో ప్రధానంగా టాలీవుడ్ టాప్ స్టార్స్ ప్రభాస్ అల్లు అర్జున్ ల పేర్లు వినిపిస్తున్నాయి. ప్రభాస్ నటిస్తున్న మూడు క్రేజీ సినిమాలు ఆది పురుష్ సలార్ ప్రాజెక్ట్ కె అయితే సలార్‌తో ప్రభాస్ వెయ్యి కోట్ల మార్కుని టచ్ చేయడం గ్యారెంటీ అనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఆది పురుష్ విషయంలో ఫ్యాన్స్ ముందు నుంచి భయపడుతున్న నేపథ్యంలో అందరి దృష్టి సలార్‌పైనే వుంది. ఇక ప్రభాస్ తరువాత బన్నీ కూడా ఈ రేసులో నిలుస్తాడని ఇన్ సైడ్ టాక్. బన్నీ ప్రస్తుతం పుష్ప 2లో నటిస్తున్నాడు. దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పుష్పతో సాధించలేని వసూళ్లని పుష్ప 2తో దక్కించుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నాడట. ఈ ఇద్దరి తరువాత సల్మాన్ ఖాన్ కూడా ఈ జాబితాలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. సల్మాన్ ఖాన్ త్వరలో కిసీ క భాయ్ కిసీకి జాన్‌తో రాబోతున్నా కానీ టైగర్ 3తో మాత్రమే ఈ ఫీట్ ని సాధించి వెయ్యి కోట్ల మార్కుని చేరుకుంటాడని బాలీవుడ్ ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

## ఫైనల్ గా "గ్యాంగ్ లీడర్" సరికొత్త ప్రింట్ సిద్ధం.!

మెగాస్టార్ చిరంజీవి తన ఇన్నేళ్ల కెరీర్ లో చేసిన ఎన్నో బిగ్గెస్ట్ హిట్ చిత్రాల్లో మాస్ ఆడియెన్స్ ని యూత్ ని ఓ రేంజ్ లో ఒక ఊపు ఊపేసిన సినిమాలు చాలా ఉన్నాయి. మరి ఆ చిత్రాల్లో దర్శకుడు విజయ బాపినీడు తో చేసిన సంచలన హిట్ చిత్రం "గ్యాంగ్ లీడర్" కూడా ఒకటి. మరి టాలీవుడ్ లో స్టార్ట్ అయ్యిన రీసెంట్ రీ రిలీజ్ ట్రెండ్ లో అయితే ఈ సినిమా కూడా సరికొత్త ప్రింట్ గా మారి మాసివ్ రీ రిలీజ్ కి ఆ మధ్య రెడీ అయ్యింది. కానీ అప్పుడు వాయిదా పడిన ఈ చిత్రం ఇప్పుడు రీ రిలీజ్ కి ఫైనల్ గా సరికొత్త డేట్ తో సిద్ధం అయ్యింది. మరి ఈ సినిమా ఈ మార్చ్ 4న ఘనంగా విడుదల కానున్నట్టుగా తెలిపారు. అలాగే ఇండస్ట్రీ లో మెగాస్టార్ 45 ఏళ్ళు పూర్తి చేసుకుంటుండంతో స్పెషల్ ఆడియో వీడియో ని కూడా ప్రదర్శనకు తీసుకువస్తున్నట్టుగా తెలిపారు. అలాగే ఈ సినిమా అయితే 4కే మరియు డాల్బీ అట్మాస్ మిక్స్ తో రిలీజ్ కాబోతుండగా విజయశాంతి హీరోయిన్ గా నటించారు.












Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com